RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | మంగళవారం, మే 12, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 31 | పేజీలు: 8 | వెల : రూ.1




**త్వరలో 17 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాల్లో 'ఎస్ఐఆర్': ఎన్నికల సంఘం**

ఐదు రాష్ట్రాల ఎన్నికలు సహా వివిధ కారణాలతో తాత్కాలిక బ్రేక్



## బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ సీరియస్

### డీజీపీకి తక్షణ విచారణ ఆదేశం

హైదరాబాద్, మే 11: పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై నమోదైన కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితీవ్రంగా స్పందించారు. కేసు దర్యాప్తును వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర డీజీపీ సివి అనంద్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మే 8న ఫిర్యాదు అందినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి డీజీపీని ప్రశ్నించినట్లు సమాచారం. కేసు పురోగతిపై పూర్తి వివరాలను డీజీపీ సీఎంకు నివేదించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన కారణంగా పోలీసు సిబ్బంది మొత్తం భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని డీజీపీ వివరించారు. దీంతో కేసు విచారణలో కొంత ఆలస్యం జరిగిందని ఆయన తెలిపారు. అయితే ఈ వివరణతో సంతృప్తి చెందని సీఎం, కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేసు సమగ్ర విచారణ కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాలను (SIT తరహాలో) ఏర్పాటు చేయాలని సీఎం డీజీపీకి సూచించారు. విచారణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. బండి భగీరథ్ కేసుపై సీఎం నేరుగా జోక్యం చేసుకోవడం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## మోడీ ముందుచూపు... దేని కోసం





హైదరాబాద్, మే 11, (వాయిస్ టుడే ) : హైదరాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో జరిగిన సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా తలెత్తిన ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, దేశ ప్రయోజనాల దృష్ట్యా కరోనా సమయంలో మనం అలవాటు చేసుకున్న పని పద్ధతులను మళ్లీ ఆచరణలోకి తీసుకురావాలని ప్రధాని కోరారు. సాధ్యమైతే చోట ఇంటి నుండే పనిచేసే విధానాన్ని ప్రోత్సహించాలన్నారు. అనవసర ప్రయాణాలను తగ్గించి, ఆన్లైన్ మీటింగ్లు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ పద్ధతులు పాటించడం వల్ల ఇంధనం ఆదా అవ్వడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల విదేశీ మారక ద్రవ్యంపై భారం పడుతోందని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత వాహనాలకు బదులుగా మెట్రో రైలు, ఆర్టీసీ బస్సులను ఉపయోగించాలని కోరారు. సొంత వాహనాలు వాడాల్సి వస్తే ఒకే వాహనంలో ఎక్కువ మంది వెళ్లాలని సూచించారు. సాధ్యమైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. దేశం నుండి విదేశీ కరెన్సీ బయటకు వెళ్లకుండా అడ్డుకునేందుకు ప్రజలు కొన్ని నియంత్రణలు పాటించాలని ప్రధాని కోరారు.అనవసరమైన విదేశీ పర్యటనలు, ఓవర్సీస్ వెకేషన్లను పక్కన పెట్టాలని, వాటికి బదులుగా దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని కోరారు.విదేశాల్లో పెళ్లిళ్లు చేసుకోవడం మానుకుని, భారత్లోనే వేడుకలు జరుపుకోవాలని సూచించారు. విదేశీ మారక ద్రవ్యంపై ఒత్తిడిని తగ్గించడానికి కనీసం ఒక ఏడాది పాటు అనవసరమైన బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని ప్రజలను కోరారు.అంతర్జాతీయ విభేదాలు, సరఫరా గొలుసులో అంతరాయాల వల్ల ఏర్పడిన సవాళ్లను భారత్ సమిష్టిగా ఎదుర్కోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం యావత్త దేశాన్ని మళ్లీ లాక్డౌన్ వస్తుందా అనే ఆలోచనలో పడేసింది. అయితే కొందరు నిపుణులు మాత్రం దేశ ఆర్థిక భద్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతోనే మోదీ ఈ వ్యాఖ్యలు చేశారని చెబుతున్నారు. పశ్చిమ ఆసియా యుద్ధం వంటి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా చమురు ధరలు భారీగా పెరిగాయని.. తద్వారా భారత్ తన విదేశీ మారక ద్రవ్యాన్ని భారీగా ఖర్చు చేయాల్సి వస్తుందని అందుకే పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించమని కోరినట్టు నిపుణులు చెబుతున్నారు. క్లుప్తంగా చెప్పాలంటే, మళ్లీ లాక్డౌన్ పరిస్థితులు రాకుండా ఉండాలన్నా, రాబోయే ప్రపంచ ఆర్థిక సంక్షోభ పరిస్థితుల నుండి సామాన్యులను, దేశ ఆర్థిక వ్యవస్థను రక్షించడానికి, ప్రజల్లో క్రమశిక్షణ, పొదుపు అనే ముందస్తు జాగ్రత్తలను అలవాటు చేసేందుకుకే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది.



## గుప్త నిధుల కోసమే అర్ధరాత్రి కాకతీయుల నాటి శివాలయం కూల్చివేత

**బడి పేరుతో గుడిని కూల్చిన రేవంత్ రెడ్డి.. ఎం లంక బిందెల వేటలో 24 అడుగుల తవ్వకాలు.**

**ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లలో 500 కోట్ల భారీ కుంభకోణం.. అన్నీ ఎక్సెస్ టెండర్లే.**

**అశోక్ నగర్లో ధ్వంసమైన మట్టికోట శివాలయాన్ని పరిశీలించిన మాజీ మంత్రి హరీశ్‌రావు**


వరంగల్ : వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంసం చేసిన 800 ఏళ్ల చరిత్ర గల కాకతీయుల నాటి మట్టికోట శివాలయాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు గారు సందర్శించారు. కూల్చివేతకు గురైన ఆలయ ప్రాంగణంలో స్థానికులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, వినయ్ భాస్కర్,

(మిగతా 2వ పేజీలో)

## మోడీ మీటింగ్.. కమలంలో జోష్

హైదరాబాద్, మే11, (వాయిస్ టుడే ) : దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కాషాయం జెండాను రెపరెపలాడించాలనేది బీజేపీ ప్రధాన లక్ష్యం.. అదే వ్యూహంతోని ప్రధాని మోదీ ముందుకు సాగుతున్నారు. పొత్తులతోనైనా లేదా ఒంటరిగానైనా ఒక్కో రాష్ట్రంలో బీజేపీ జెండాను పాతుకుంటూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది వస్తోంది. ఈ సూత్రంలోనే చరిత్రను తిరగరాస్తూ బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది బీజేపీ. ఇప్పుడు ఫోకస్ తెలంగాణపై పెట్టింది. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని ప్రధాని మోదీ పరేడ్ గ్రౌండ్ సభలో మాట్లాడడం తెలంగాణ నేతల్లో జోష్‌ను పెంచేసింది.అందుకు తగ్గట్టుగానే సభలో తెలంగాణ బీజేపీ నేతలు కూడా మాట కలిపారు. తొలత ఎంపీ డీకే ఆరుణ మాట్లాడుతూ దేశంలోని అనేక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందన్నారు. మళ్లీ మళ్లీ ప్రజలు సుపరిపాలన అందించడం వల్లే బీజేపీ అధికారంలోకి వస్తోందన్నారు. బీజేపీ నెక్ట్స్ టార్గెట్ తెలంగాణే అనీ.. అందుకు తగ్గట్టుగా కార్యకర్తలు పని చేయాలనీ

(మిగతా 2వ పేజీలో)



## బండి సంజయ్ కుమారుడిపై తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి కక్షపూరితంగా వ్యవహరించడం లేదు

### మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి గా మీరే స్వయంగా మీ కుమారుడి పై వచ్చిన ఆరోపణలను విచారణ చేయాలని కోరాల్సింది మీ మీద కుట్ర చేస్తున్నారని , సానుభూతి పొందే ప్రయత్నం ఆపాలి. అమ్మాయి మిమ్మల్ని కలిసిన మాట వాస్తవమా కాదా, అమ్మాయితో బాబు తిరిగిన మాట వాస్తవమా కాదా వాటిని నిరూపించుకునే ప్రయత్నం చేయాలి. ముందు మీ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి పొరపాటు జరిగినా మీరు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి చట్టం తన పని తాను చేసుకునే విధంగా ఉండాలని కోరుకుంటున్నా ఎవరి పట్ల తెలంగాణ ప్రభుత్వానికి వివక్ష లేదు, తెలంగాణ బిడ్డలను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వానికి ఉంది తప్పకుండా తెలంగాణ ఆడబిడ్డలకు విశ్వాసం కలిగిస్తున్న..ఇలాంటి చర్యల్లో బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది మున్నూరు కాపు సంఘ నాయకులు వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. ఆ అమ్మాయి కూడా మున్నూరు కాపు చెందిన

(మిగతా 2వ పేజీలో)



## ఏపీని ప్రపంచస్థాయి "మైస్" కేంద్రంగా మార్చడమే లక్ష్యం



**అంతర్జాతీయ ఈవెంట్ల అనుమతులకు ప్రత్యేక బ్యూరోల ఏర్పాటు**

**అమరావతిలో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల ఏర్పాటుకు అనుమతి**

**సింగపూర్ సన్ టెక్ సిటీని సందర్శించిన మంత్రి నారా లోకేష్**

సింగపూర్: రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్ లోని సన్ టెక్ సిటీని సందర్శించారు. అక్కడ డీపీ అర్బన్ ఆర్కిటెక్ట్ సంస్థ డైరెక్టర్ ఆనందన్ కరుణాకరన్ తో లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రపంచస్థాయి మైస్ (వీ×జజు – వీవవ్ఱఅస్త్రం, ×అఎవత్ఱజవం, జశీఅటవతీవఅఎవం, ఖఅస జుఞ్ష్ట్రఱఎఱశీఅం) ఈవెంట్లకు కేంద్రంగా మారడమే ఆంధ్రప్రదేశ్ లక్ష్యమని రాష్ట్ర మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇందుకోసం తాము కొత్త మైస్ విధానాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ఈవెంట్ నిర్వాహకులకు సింగిల్ విండో అనుమతులను వేగవంతం చేయడానికి విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలలో ప్రత్యేక బ్యూరోలను ఏర్పాటు చేస్తున్నామని

(మిగతా 2వ పేజీలో)

## ఇంటర్ అడ్మిషన్లపై గందరగోళానికి తెర.. యథాతథంగా ప్రవేశాలు!

హైదరాబాద్, మే 11, (వాయిస్‌టుడే) : తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లపై నెలకొన్న గందరగోళానికి ప్రభుత్వం తెరదించింది. 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను యథావిధిగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇంటర్ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండటం, అడ్మిషన్లకు సమయం తక్కువగా ఉండటంతో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు.పాఠశాల విద్య తర్వాత డ్రాపవుట్లను తగ్గించేందుకు, సీబీఎస్ఈ తరహాలో 11, 12 తరగతులను పాఠశాలల్లోనే నిర్వహించాలని విద్యా కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో ఇంటర్ను పాఠశాల విద్యలో విలీనం చేయాలని ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)



వాయిస్
మంగళవారం, మే 12, 2026

# 18 కి.మీ రోడ్డుమార్గంలో ప్రయాణించిన ప్రధాని మోదీ...

హైదరాబాద్, మే 11, (వాయిస్‌టుడే) : ప్రధాని నరేంద్ర మోదీ తన హైదరాబాద్ పర్యటనలో పెద్ద మనసు చాటుకున్నారు. ఒక వివాహ వేడుకకు తన వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో, చివరి నిమిషంలో తన ప్రయాణ ప్రణాళికను మార్చుకుని అందరి మన్ననలు పొందారు. రాజకీయాలకు అతీతంగా ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే, ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చారు. షెడ్యూల్ ప్రకారం, ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ హైదరాబాద్లోని హైటెక్ సిటీలో ఉన్న హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, అదే ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి కుమారుడు అజిత్ రెడ్డి, ఐపీఎస్ అధికారిణి లక్ష్మీ సౌజన్యల వివాహం జరగాల్సి ఉంది. ఈ విషయం ప్రధాని దృష్టికి వెళ్లగానే, ఆయన వెంటనే స్పందించారు. తన భద్రతా ఏర్పాట్ల వల్ల పెళ్లికి హాజరయ్యే దాదాపు 5,000 మంది అతిథులకు, కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని అధికారులను ఆదేశించారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని సూచించారు. దీంతో అధికారులు హెలికాప్టర్ ల్యాండింగ్ను మరోచోటికి మార్చి, అక్కడి నుంచి ప్రధాని దాదాపు 18 కిలోమీటర్ల దూరం రోడ్డు మార్గంలో ప్రయాణించి కార్యక్రమ వేదికకు చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ తెలంగాణలో రూ. 9,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. వరంగల్లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి 'పీఎం మిత్ర పార్క్' (కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్), మహబూబ్నగర్–గూడెబెల్లూరు మధ్య 167వ నంబరు జాతీయ రహదారి నాలుగు లైన్ల విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.



# గుప్త నిధుల కోసమే అర్ధరాత్రి కాకతీయుల నాటి శివాలయం కూల్చివేత

ఆరూరి రమేష్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శివాలయ సందర్శన అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలనలో బడులు ఆగమే కాదు.. ఏకంగా గుడుల విధ్వంసం కూడా జరుగుతోంది. ఆనాడు కేసీఆర్ గారు మన ఊరు–మన బడి పెడితే రేవంత్ రెడ్డి దాన్ని అర్థాంతరంగా నిలిపేశారు. రేవంత్ రెడ్డి పుణ్యమా అని ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోంది. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి వంద శాతం రుణమాఫీ చేయకుండా మాట తప్పిన భారతదేశ తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆయనకు దేవుడంటే భయం లేదు, భక్తీ లేదు. కేసీఆర్ యాదాద్రి లాంటి మహా పుణ్యక్షేత్రాలను నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం హైడ్రా పేరుతో పేదల ఇండ్లు, మసీదులు, చర్చీలు, ఇప్పుడు ఏకంగా గుడులు కూలగొడుతున్నాడు. విశాఖ పీఠం కూలుస్తా అని మొన్న అధికారులను పంపాడు. సీఎం అయిన కొత్తలో సెక్రటేరియట్ కు పోతే లంక బిందెలు దొరుకుతాయనుకున్నా అని రేవంత్ రెడ్డి అన్నాడు. ఆయన అనుయాయులతో కలిసి నిజాం భవనాల చుట్టూ గుప్త నిధుల కోసం బాగానే వెతికాడు. అక్కడ దొరకకపోయే సరికి ఇప్పుడు కాకతీయుల గుడుల మీద పడ్డాడు. అశోక్ నగర్ లో కాకతీయ గణపతి దేవుడు నిర్మించిన 800 ఏళ్ల నాటి అద్భుతమైన శివాలయాన్ని ఉద్దేశపూర్వకంగా కూల్చేశారు. ఆలయ రక్షణ కోసం ఉన్న అతిపెద్ద మట్టి ఆనకట్టను తొలుచుకుంటూ వెళ్లి మరీ గర్భగుడిని ధ్వంసం చేశారు. రాత్రి 12 నుంచి 1 గంట మధ్య, చీకట్లో గర్భగుడి కింద ఏకంగా 24 అడుగుల లోతు భారీ గుంత తవ్వారు. స్కూల్ కట్టే పనైతే పగలు చేయొచ్చు కదా? అర్ధరాత్రి ఎందుకు తవ్వారు? గుప్త నిధుల వేటలో రేవంత్ రెడ్డి డైరెక్షన్ లోనే ఈ కుట్ర జరిగింది. ఇది గుప్త నిధుల కోసం జరిగిన తవ్వకమే అని పురావస్తు శాఖ జిల్లా అధికారి బుజ్జి ఈ నెల 7వ తేదీన కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారని అన్నారు. ఆర్కియాలజీ అధికారి కంప్లైంట్ ఇచ్చినా ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ కాలేదు, మిషనరీ సీజ్ చేయలేదు, ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు. అంటే దీని వెనుక రాష్ట్ర ప్రభుత్వ పెద్దల హస్తం ఉందన్నది స్పష్టం. బీఆర్ఎస్ హయాంలో ధరణిలో ఇది దేవాలయ భూమి గా ఉంటే.. కాంగ్రెస్ రాగానే భూభారతిలో రాత్రికి రాత్రే ప్రభుత్వ భూమిగా ఎట్లా మారిందని అన్నారు. స్కూల్ కట్టడానికి చుట్టూ కావలసినంత స్థలం ఉంది. అసలు ఈ



నియోజకవర్గంలో వేరే చోట జీవో వచ్చిన స్కూల్ ను ఇక్కడికి ఎందుకు మార్చారు. గుడి ఉన్నకాడ బడి కట్టొచ్చు, కానీ పోయిపోయి గుడినే కూలగొట్టడం ఎందుకు. పురావస్తు శాఖ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బాధ్యులను అరెస్ట్ చేసి మిషనరీని సీజ్ చేయాలి. యుద్ధప్రాతిపదికన ఈ చారిత్రక శివాలయాన్ని పునరుద్ధరించాలి. 958 చట్టం ప్రకారం వందేళ్లు దాటిన కట్టడాలు ఆర్కియాలజీ పరిధిలోకి వస్తాయి కాబట్టి, ఈ స్థలాన్ని తక్షణమే పురావస్తు శాఖకు అప్పగించాలి. అర్ధరాత్రి తవ్వకాల్లో బయటపడ్డ గుప్త నిధులు, లంక బిందెలు ఏ ప్రభుత్వ పెద్దల ఇళ్లకు పోయాయో సమగ్ర విచారణ జరగాలి. సీవీసీకి, విజిలెన్స్ కు సైతం ఫిర్యాదు చేస్తామని అన్నారు.

నర్సంపేట ప్యాకేజ్–8 కింద 136 కోట్లకు టెండర్ ఉంటే అది 142 కోట్లకు (4.86% ఎక్సెస్) ఇచ్చారు. తమకు అనుకూలంగా ఉండేందుకు ఒక రిటైర్డ్ అధికారిని చీఫ్ ఇంజనీర్ గా పెట్టుకుని ఈ 500 కోట్ల దోపిడీకి తెరతీశారు. కాంట్రాక్టర్లు నా మనుషులైతే టెండర్లు రద్దు చేయి. టెండర్లు దక్కించుకున్న వాళ్లు హరీశ్ రావు మనుషులే అని రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నాడు. వాళ్లు నా మనుషులే అయితే వెంటనే ఆ టెండర్లను రద్దు చేయి..నేనే కదా రద్దు చేయమని డిమాండ్ చేస్తున్నదని అన్నారు.

## త్వరలో 17 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాల్లో 'ఎస్ఐఆర్': ఎన్నికల సంఘం

### ఐదు రాష్ట్రాల ఎన్నికలు సహా వివిధ కారణాలతో తాత్కాలిక బ్రేక్

### 99 కోట్ల మంది ఓటర్లలో 60 కోట్ల ఓటర్ల 'ఎస్ఐఆర్' ప్రక్రియ పూర్తి

### మిగిలిన 40 కోట్ల ఓటర్ల 'ఎస్ఐఆర్' ప్రక్రియ త్వరలో చేపట్టనున్నట్లు వెల్లడి


రాబోయే కొద్దిరోజుల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) మూడవ దశను ప్రారంభిస్తామని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. 40 కోట్ల మంది ఓటర్లను కవర్ చేస్తూ, మిగిలిన 17 రాష్ట్రాలు, 5 కేంద్రపాలిత ప్రాంతాల్లో 'ఎస్ఐఆర్' ఉంటుందని వెల్లడించారు. ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరిగాయి. ఈ నేపథ్యంలో 'ఎస్ఐఆర్' ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. ఫలితాలు వెలువడిన నేపథ్యంలో మూడో దశకు సమాయత్తమవుతుంది. ఇప్పటి వరకు ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కేరళ, పుదుచ్చేరి, అండమాన్ నికోబర్ దీవులు, లక్షద్వీప్, గుజరాత్, మధ్యప్రదేశ్, గోవా, బీహార్ రాష్ట్రాలలో 'ఎస్ఐఆర్' చేపట్టారు. అసోంలోనూ ప్రత్యేక సవరణ కార్యక్రమం జరిగింది. మొత్తం దేశంలోని 99 కోట్ల మంది ఓటర్లలో 60 కోట్ల ఓటర్లకు సంబంధించిన 'ఎస్ఐఆర్' ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. వాస్తవానికి, ఏప్రిల్ నుంచి సర్ ప్రక్రియ చేపట్టనున్నట్లు పై రాష్ట్రాలకు ఫిబ్రవరి 19వ తేదీన ఈసీ లేఖ రాసింది. ఐదు రాష్ట్రాల ఎన్నికలు సహా వివిధ కారణాల వల్ల బ్రేక్ పడింది. వాటితో పాటు ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాలు సుప్రీంకోర్టుకు వెళ్ళడం కూడా జాప్యానికి కారణమైంది.

## జూన్ 1 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం: పశ్చిమ బెంగాల్ సీఎం


### ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్న సువేందు అధికారి

### ప్రజారవాణాపై ఆధారపడే మహిళలకు ప్రయోజనం కలుగుతుందన్న సీఎం

### ఆయుష్మాన్ భారత్ పథకాన్ని కూడా వచ్చే నెల నుంచి అమలు చేస్తామని హామీ



ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తామని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి అన్నారు. జూన్ 1వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో ప్రజారవాణాపై ఆధారపడే లక్షలాది మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇందులో ఉద్యోగినులు, విద్యార్థులు కూడా ఉంటారని తెలిపారు. పెరుగుతున్న జీవన వ్యయాల నేపథ్యంలో కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని కూడా వచ్చే నెల నుంచి అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమల్లో ఉన్న సామాజిక సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ఉద్యోగాల భర్తీకి వయో పరిమితిని ఐదేళ్ళు పొడిగించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.




# చెరువుల చెంత హైడ్రా సీసీటీవీ నిఘా

### ఆక్రమణలకు ఆస్కారం లేకుండా చర్యలు

### 900ల కెమేరాలను అమర్చి నిరంతర పర్యవేక్షణ

హైదరాబాద్, మే 11: చెరువుల పరిరక్షణకు హైడ్రా పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసింది. మట్టితో నింపి కబ్జా చేయాలనే ప్రయత్నాలకు చెక్ పెట్టింది. చెరువుల చెంత సీసీటీవీ కెమేరాలు పెట్టి గట్టి నిఘా ఏర్పాటు చేసింది. వీటిని హైడ్రా కార్యాలయంలోని సర్వర్‌కు అనుసంధానించింది. నిరంతరం చెరువుల చెంత ఏం జరుగుతుందో తెలుసుకునే వ్యవస్థను హైడ్రా కార్యాలయం నుంచే పర్యవేక్షించేలా ఏర్పాటు చేసింది. సీసీటీవీ కెమేరా నిఘా వ్యవస్థను సోమవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రారంభించారు. చెరువులలో మట్టి పోయకుండా.. ఆక్రమణలు జరగకుండా ఇప్పటికే లేక్ ప్రొటెక్షన్ టీమ్‌లు పర్యవేక్షిస్తున్నాయి. వీటికి తోడు సీసీటీవీ కెమేరా వ్యవస్థ అదనంగా అందుబాటులోకి వచ్చినట్టయ్యింది. చెరువుల్లో ఎవరైనా నిర్మాణ వ్యర్థాలు వేసినా.. మట్టితో నింపేందుకు ప్రయత్నించినా..కబ్జాలు చేసినా సీసీటీవీ కెమేరాల ద్వారా తెలుసుకునే వెసులుబాటు హైడ్రాకు లభించింది. హైడ్రా కార్యాలయంలో ఉన్న కంట్రోల్ రూం నుంచి మోనిటర్లద్వారా నిరంతరం పరిశీలిస్తారు. మట్టిని తెచ్చి పోసిన పక్షంలో ఆ వాహనం వివరాలను తెలుసుకోవడంతో పాటు.. అక్కడే ఉన్న లేక్ ప్రొటెక్షన్ టీమ్‌ను కూడా అప్రమత్తం చేస్తారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఉన్న మోనిటర్లకు కూడా చెరువుల చెంత హైడ్రా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమేరాలను అనుసంధానం చేశారు. దీంతో నిఘా మరింత పటిష్టంగా ఉంటుందని హైడ్రా కమిషనర్ చెప్పారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్యతో పాటు అదనపు కమిషనర్ ఆర్ సుదర్శన్ కూడా సీసీటీవీ వ్యవస్థను ప్రారంభించిన వారిలో ఉన్నారు.



# మోదీ బంగారాన్ని ఎందుకు కొనొద్దంటున్నారు?

హైదరాబాద్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాటి హైదరాబాద్ పర్యటన సాంతం ఆసక్తికరంగానే సాగింది. తెలంగాణ పర్యటనకు వచ్చిన మోదీ హైదరాబాద్ లో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంటికి వెళ్లి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఇక బీజేపీ తెలంగాణ శాఖ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన మోదీ బంగారం కొనొద్దంటూ దేశ ప్రజలకు పిలుపునిచ్చి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. మోదీ నోట నుంచి బంగారం కొనొద్దన్న మాట విన్నంతనే..ఆ వ్యాఖ్యలు తెగ వైరల్ అయిపోయాయి. ఎందుకంటే దేశ ప్రజలు ఏం చేస్తే బాగుంటుందో చెప్పే బాధ్యత ప్రధానిగా మోదీకి ఉన్నా..మరీ బంగారం కొనొద్దంటూ జనానికి చెప్పడం ఒకింత వింతగానే ఉందన్న మాట అయితే బలంగానే వినిపిస్తోంది. అయినా పొదుపులో అన్నింటికంటే మెరుగైన మార్గం బంగారం కొనుగోలు. మరి అలాంటి బంగారాన్ని కొనొద్దంటూ మోదీ ఎందుకు చెప్పారు? దానికీ ఓ రీజనుంది. ఆ రీజనేమిటో మోదీనే వెల్లడించారు. బంగారం రేట్లు ఇటీవలి కాలంలో ఓ రేంజిలో మారిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేనంత స్థాయిలో బంగారం రేట్లు పెరిగాయి.

## మోడీ మీటింగ్.. కమలంలో జోష్

మోదీ పిలుపునిచ్చినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేననటి స్పష్టం చేశారు. దేశ వ్యతిరేక శక్తులతో బీజేపీ పోరాడుతోందన్నారు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు. దేశాన్ని ఉత్తరాది, దక్షిణాదిలుగా విభజించే వారితో అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఎంతో ముఖ్యమన్నారు. ఇక అధికారంలోకి వచ్చేముందు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు కేంద్రమంత్రి బండి సంజయ్. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ధాన్యం కొనుగోళు చేయడం లేదని విమర్శించారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పోరాడాలన్నారు. ఇక తెలంగాణలో బీజేపీ 8 ఎంపీ సీట్లు గెలిచిందన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఒక కుటుంబం చేతిలో పదేళ్లు తెలంగాణ నలిగిపోయిందన్నారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలంగాణలో ప్రధాని మోదీ సభ విజయవంతం కావడంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. మోదీ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు సాగాలంటూ నేతలు కార్యకర్తలకు సూచించారు. బెంగాల్ తరహాలోనే తెలంగాణలోనూ అధికారం సాధించాలని సూచించారు.

## బండి సంజయ్ కుమారుడిపై తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి కక్షపూరితంగా వ్యవహరించడం లేదు

అమ్మాయి అని తెల్సింది. ఇందులో ఎవరు ఎవరిని బ్లేమ్ చేయడానికి వాడడం లేదు ముఖ్యమంత్రి డిజిపితో మాట్లాడి విచారణకు ఆదేశించారు మహిళా డీసీపీ అధికారి తో విచారణ జరుగుతుంది. దోషులు ఎంతటి వారైనా చట్టం ముందు తప్పించుకోలేరు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని స్వయంగా ముఖ్యమంత్రి డీజీపీ ని ఆదేశించారు. రాజకీయ ఒత్తిడి జరిగి విచారణలో ఎలాంటి మార్పులు ఉండవు అటువంటి సంఘటనలు జరిగి ఉంటే దోషి మీద కఠిన చర్యలు తీసుకోవడం లో వెనకడుగు వేసే ప్రసక్తి లేదు ఈ అంశంలో బీసీ ల అంశం తెరమీదకు తేవడం సరికాదు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని విచారణకు అడ్డుకుంటే ప్రజాస్వామ్యం గౌరవించదు ఇలాంటి సంఘటనలు జరిగినపుడు మన వ్యక్తిత్వానికి ఇబ్బంది అయినప్పుడు ఒక అడుగు ముందుకు వేసి మనమే విచారణకు ఆదేశించాలి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోలీసులు పూర్తిస్థాయి విచారణ జరిగి దోషులు కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నా.

## ఏపీని ప్రపంచస్థాయి "మైస్" కేంద్రంగా మార్చడమే లక్ష్యం

లోకేష్ చెప్పారు.. రాబోయే 5 సంవత్సరాలలో రాష్ట్రంలోని హోటల్ గదుల సంఖ్య 4 రెట్లు పెరిగి 20,000కు చేరుకుంటుందని మంత్రి లోకేష్ అన్నారు. ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ హాస్పిటాలిటీ సంస్థలు అమరావతికి వస్తున్నాయి. మైస్ పరిశ్రమను ప్రోత్సహించడానికి అమరావతిలో 4 కన్వెన్షన్ సెంటర్లకు రాష్ట్రం ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో ఒక ప్రపంచ స్థాయి వీ×జజు కేంద్రాన్ని నిర్మించబోతున్నాం. భారత ప్రభుత్వ ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్‌తో భాగస్వామ్యంతో వైజాగ్‌లో ఆంధ్ర మండపాన్ని ఏపీ ఇప్పటికే ప్రకటించింది. విశాఖ తీరప్రాంతం గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ గ్లోబల్ టెక్ కంపెనీలకు ఆతిథ్యం ఇస్తోందని లోకేష్ తెలిపారు. డీపీ అర్బన్ ఆర్కిటెక్ట్ డైరెక్టర్ ఆనందన్ కరుణాకరన్ మాట్లాడుతూ... సింగపూర్ డౌన్ టౌన్ వ్యాపార కేంద్రానికి నడిబొడ్డున ఉన్న సన్ టెక్ సిటీ ని తమ సంస్థ డిజైన్ చేసిందని, ఇది 42వేల మీటర్ల విస్తీర్ణంలో అధునాతన సాంకేతికతతో నిర్మించిన ఈవెంట్ ప్లేస్ అని తెలిపారు. సింగపూర్ ను అగ్రశ్రేణి, సురక్షితమైన, విశ్వసనీయమైన గమ్యస్థానంగా నిలబెట్టడానికి సింగపూర్ టూరిజం బోర్డ్ (ఎస్టీబీ) విస్తృత ప్రచారం కల్పిస్తోంది. 2040 నాటికి మైస్ సందర్శకుల వ్యయాన్ని పెంచడం, తద్వారా టూరిజం ఆదాయాన్ని మూడు రెట్లు పెంచడం సింగపూర్ టూరిజం బోర్డు లక్ష్యం. ఈ పరిశ్రమ సుస్థిరత ధృవీకరణపై ఎక్కువగా దృష్టి సారిస్తుంది. సన్‌టెక్ సిటీ, మెరీనా బే సాండ్స్ వంటి ఇప్పటికే ఉన్న వేదికలపై కొత్త వీ×జజు హబ్‌ను నిర్మించడానికి సింగపూర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆనందన్ కరుణాకరన్ చెప్పారు.

## ఇంటర్ అడ్మిషన్లపై గందరగోళానికి తెర.. యథాతథంగా ప్రవేశాలు!

భావించింది. దీంతో ఇటీవల విడుదల చేసిన ఇంటర్ అడ్మిషన్ల షెడ్యూల్ను బోర్డు రద్దు చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. విలీన ప్రక్రియకు సమయం పడుతుందని, అనేక సాంకేతిక సమస్యలు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. చివరి నిమిషంలో సమస్యల గురించి చెప్పడంపై అధికారుల తీరుపై సీఎం అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. కేవలం విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఈ ఏడాదికి పాత పద్ధతిలోనే అడ్మిషన్లకు అనుమతిస్తున్నట్లు స్పష్టం చేశారు. విలీన ప్రక్రియపై విస్తృతంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఎడ్యుకేషన్ పాలసీ కమిటీని సీఎం ఆదేశించారు. ఆ నివేదికపై శాసనసభలో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఊరట లభించింది. ఈ నిర్ణయం పట్ల ఇంటర్ విద్యా జేఏసీ, ప్రైవేట్ జూనియర్ కాలేజీల యాజమాన్యాల సంఘం హర్షం వ్యక్తం చేశాయి.

# వడ్డెర కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్‌గా గుంజ రేణుక నారాయణ నియామకంపై హర్షం

## అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజాల



హైదరాబాద్, మే 10: రాష్ట్రంలో అత్యంత బలహీనవర్గానికి చెందిన మహిళ గుంజ రేణుక నారాయణ ను వడ్డెర కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజాల హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్, బషీర్ నాగ్, దేశోద్ధారక భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘం మహిళా అధ్యక్షురాలు కుంచపు రామ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రాపెన్ గిరిబాబు, ఉపాధ్యక్షులు ఏం. హనుమంతు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డి. కృష్ణ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఈ. వెంకటేష్, ఎల్బీ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు కె. బ్రహ్మయ్య తో కలిసి రమేష్ మంజాల మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో వడ్డెర కులస్థులు అత్యంత వెనుకబడి ఉన్నారని గుర్తించి, వడ్డెర ఫెడరేషన్ ఏర్పాటు చేసిన వడ్డెరుల సంక్షేమం కోసం రుణాలు మంజూరు చేయడం జరిగిందని, అనంతరం బి.ఆర్.ఎస్ పాలనలో వడ్డెర ఫెడరేషన్ కు నిధులు మంజూరు చేయకుండా మొండి చేయి చూపిందని గుర్తు చేసారు. సామజిక కార్యకర్తగా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలుగా ప్రజలకు, పార్టీకు సేవలందించిన గుంజ రేణుక నారాయణ ను వడ్డెర కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడాన్ని బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన వడ్డెర కుల ద్రోహులు వ్యతరేకిస్తున్నారని, బి.ఆర్.ఎస్ హయాంలో వడ్డెర ఫెడరేషన్ కు ఎందుకు నిధులు కేటాయించలేదని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ ను ఎందుకు నియమించలేదని అయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అత్యంత వెనుకబడి ఉన్న వడ్డెర సామాజికవర్గాన్ని గుర్తించి వారి సాధికారతకు వడ్డెర కో ఆపరేటివ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఒక మహిళను చైర్మన్ గా నియమించడం అభినందనీయం అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే కాంగ్రెస్ పార్టీ ని విమర్శిస్తే సహించేదిలేదని, తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. వడ్డెరులు దశాబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీ వెంటనే ఉన్నారని, ఇక ముందుకు కూడా కాంగ్రెస్ పార్టీ వెంటనే ఉంటామని రమేష్ మంజాల తెలిపారు.



## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మే 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్ ) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంర్ఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ......... ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

### రూ.25 వేల నగదు బహుమతి అందజేత

### రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్ మాజీ అధ్యక్షులు బండి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సోదరులు సంయుక్తంగా ఘనంగా సన్మానం

మూసాపేట్, మే 11(వాయిస్ టుడే): మూసాపేట్ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు హారిక, రమా శ్రీ, సంరక్ష, రామోజీలను రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్ మాజీ అధ్యక్షులు బండి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సోదరులు సంయుక్తంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాలువాలు కప్పి, స్వీట్ ప్యాకెట్లు అందజేయడంతో పాటు ప్రతి విద్యార్థికి రూ.25 వేల నగదు బహుమతిని ప్రోత్సాహకంగా అందించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన నిర్వాహకులు విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తాము చదివిన పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రాబోయే రోజుల్లో కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తే తమ నుంచి మరింత సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెయిన్‌బో విస్టాస్ అధ్యక్షులు టి. సత్యనారాయణ రెడ్డి, మన్నూరు మధుసూదన్ రెడ్డి, బొల్లం వెంకట్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, యాదగిరి రెడ్డి, గీతారెడ్డి, పల్లవి రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ చైర్మన్‌గా గద్వాల విజయలక్ష్మి నియామకం




### – మున్నూరు కాపు మహాసభ శుభాకాంక్షలు
### – అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ రావు

హైదరాబాద్ : మే 11(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్‌గా నియమితులైన గద్వాల విజయలక్ష్మి కి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మహాసభ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, హక్కుల పరిరక్షణలో మహిళా కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందని, గద్వాల విజయలక్ష్మి నాయకత్వంలో మహిళా కమిషన్ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కార్యవర్గ సభ్యులందరూ ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, ఆమె పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

## పీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత నాగిరెడ్డి ఫైర్..

### తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారంటూ విమర్శలు



కూకట్‌పల్లి, మే 11(వాయిస్ టుడే): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనలో చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ 'ఏ' బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు కోరుతుంటే, ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి రాజకీయ వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. "ముఖ్యమంత్రిని పార్టీ మారమని సూచించడం ప్రధాని హోదాకు తగినది కాదు. నిధులు అడిగితే రాజకీయ విమర్శలు చేయడం కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నార్థకంగా మారుస్తోంది" అని నాగిరెడ్డి పేర్కొన్నారు. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో గుజరాత్ అభివృద్ధికి కేంద్రం నుంచి భారీ నిధులు అందాయని గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు తెలంగాణకు న్యాయమైన నిధులు కోరితే రాజకీయ కోణంలో చూడటం సరికాదన్నారు. "తెలంగాణ ఎవరికీ తలవంచదు.. జీ హుజూర్ అనదు" అంటూ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కాపాడే విషయంలో రాజీ ఉండదని స్పష్టం చేశారు.




## విద్యుత్ సంస్థల నియామకాలలో బీసీలకు అన్యాయం జరిగిందా?

### జెన్‌కోలో బీసీ కమిషన్ విచారణ

హైదరాబాద్: మే 11(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థల నియామకాలలో రిజర్వేషన్ల అమలుపై తెలంగాణ వెనుకబడిన తరగతుల (బీసీ) కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్, ట్రాన్స్‌కో కార్యాలయాలను సందర్శించిన కమిషన్, ఈరోజు జెన్‌కో కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర విచారణ చేపట్టింది. 2014 నుండి ఇప్పటివరకు జరిగిన నియామకాలలో అనుసరిస్తున్న విధానాలు, బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై తెలంగాణ రాష్ట్ర విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఓసీ కటాఫ్ మార్కుల కంటే అధిక మార్కులు సాధించిన అభ్యర్థులు రిజర్వేషన్ కేటగిరిలో నియమితులైన అంశంపై కమిషన్ ఆరాతీసింది. ఈ విషయానికి సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్‌కు సమర్పించాలని జెన్‌కో సీఎండీ ఎస్. హరిష్, ఐఏఎస్‌ను కమిషన్ ఆదేశించింది. అలాగే బీసీ ఉద్యోగులకు సంబంధించిన పలు ఇతర సమస్యలపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ సంస్థ యాజమాన్యం మరియు ఉద్యోగులు పరస్పర సామరస్యంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని సీఎండీని కోరారు. సమావేశంలో బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి, సభ్య కార్యదర్శి బి. బాల మాయ దేవి, ఐఏఎస్, కమిషన్ అధికారులు, జెన్‌కో సీఎండీ ఎస్. హరిష్, ఐఏఎస్, ఇతర ఉన్నతాధికారులు, తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె. కుమారస్వామి, వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ధాతృత్వం చాటుకున్న గ్రామ ప్రథమపౌరుడు

తొర్రూరు, మే 11 వాయిస్ టుడే : చీకటాయపాలెం గ్రామ సర్పంచ్ చిదిరాల కృష్ణమూర్తి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ కొలుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పాఠశాల భవనాలకు సున్నాలు లేక వెలవెలబోతున్న తరుణంలో పాఠశాల భవనాలకు రంగులు వేయించవలసిందిగా సర్పంచ్ ప్రమాణ స్వీకారం తర్వాత గ్రామ పెద్దలను కోరడం జరిగింది. కోరిన తక్షణమే సర్పంచ్ పెద్ద మనసుతో స్పందించి తాను పాఠశాల భవనాలకు రంగులు వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. బడిబాట విద్య వారోత్సవాల సందర్భంగా సోమవారం పాఠశాలకు రంగులు వేయడం సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సరిత , ఉపాధ్యాయ బృందం కే రాములు, పి వెంకటేశ్వర్లు, బి కృష్ణమూర్తి, ఎస్ రాము, వార్డు సభ్యులు రమేష్, శేఖర్, గ్రామ కార్యదర్శి షబ్బీర్ మీయా, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ దాతృత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా నాయకులు, బిఎల్‌ఏలు అప్రమత్తతో పనిచేయాలి

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్ మే 11(వాయిస్ టుడే ): బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 127- రంగారెడ్డి నగర్ డివిజన్ లోని ఆదర్శ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) పై నిర్వహించిన రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన నాయకుల, బిఎల్‌ఏ ల అవగాహన సదస్సు కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమ నిర్వాహణ, పాటించవలసిన నియమ, నిబంధనలు, సర్ కార్యక్రమ ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.2002 జనాభా ప్రాతిపదికన ఎన్నికల సంఘం అద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో నిజమైన ఓటర్లను గుర్తించడంతో పాటు, డూప్లికేట్ ఓట్లు, పర్మినెంట్ మైగ్రేటెడ్ ఓట్లు, అసలు మనుషులు లేని పేర్లతో ఉన్న ఓట్లను గుర్తించడం, కుటుంబ సభ్యుల ఓట్లను మ్యాపింగ్ చేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, ఇంకా ఏమైనా చేర్పులు, మార్పులు ఉంటే వాటిని సరిదిద్దేలా నాయకులు, బిఎల్‌ఏలు, సంక్షేమ సంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్స్, యువత ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలను చైతన్య పరుస్తూ అధికారులను సమన్వయ పరుచుకుంటూ సర్ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలనేలా పనిచేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా నాయకులు, బిఎల్‌ఏలు అప్రమత్తతో పనిచేయాలన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంకై చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, నూతన కమిటీల నియామకంతో పాటు పార్టీ బలోపేతానికి మరింత ప్రజల్లోకి ఎలా దూసుకువెళ్లాలనే చేపట్టవలసిన కార్యాచరణను వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భాగవత ప్రవచన మహోత్సవ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ మే 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్(కుత్బుల్లాపూర్ డివిజన్)పరిధి బీరప్ప నగర్ బీరప్ప ఆలయం లో గత 7 రోజులుగా నిర్వహిస్తున్న భాగవత ప్రవచనం యొక్క విశిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.



## కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమం పై అవగాహన సదస్సు

కుత్బుల్లాపూర్ మే 11(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో చింతల్ సర్కిల్ పరిధిలోని చింతల్ మరియు రంగారెడ్డి నగర్ గిరి నగర్ డివిజన్లలో ముఖ్య నాయకులతో ఎన్ఆర్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో సర్ కార్యక్రమం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ నెల 11 నుండి కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా (స్పెషల్ ఇంటెన్షవ్ రెవిషన్ ) ఎస్ఐఆర్ పేరుతో 2002 జనాభా లెక్కల ప్రకారం ఎంతమంది ఓటర్లు ఉన్నారు వారి వివరాలను సేకరించి నూతన ఓటర్లుగా నమోదు చేయనున్నారు, కాబట్టి బూత్ స్థాయి ఏజెంట్ బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లను తొలగించకుండా అప్రమత్తంగా ఉండే విధంగా బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రింది క్షేత్ర స్థాయి లో పనిచేయాలని తెలియజేశారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తెలిపారు, ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదు అది మన బాధ్యత సరైన నాయకుడిని ఎన్నుకోవడానికి ప్రతి ఓటు కిలకం అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల అధికారులు బిఎల్ఓ లు ఇంటింటికి వచ్చి వివరాలు సేకరిస్తారు వారికి సరైన సమాచారాన్ని అందించి కార్యక్రమంలో నిష్పక్షపాతంగా సర్ కార్యక్రమం లో భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరి నగర్, చింతల్, రంగారెడ్డి నగర్, డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుండిగల్ ప్రజావాణిలో ప్రజా సమస్యలపై డిప్యూటీ కమిషనర్ దృష్టి

కుత్బుల్లాపూర్ మే 11(వాయిస్ టుడే ): దుండిగల్ సర్కిల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన 2 ఇంజనీరింగ్ -1, ఎంటమాలజీ-1, దరఖాస్తులు స్వీకరించబడినవి.సంబంధిత సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం 12 మే 2026



## హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

**భోజనం మరియు మెను పై విద్యార్థులను ఆరా తీసిన కలెక్టర్**

**స్టోర్ రూం నిల్వల రికార్డుల్లో వ్యత్యాసాలు**

**వార్డెన్ హాల్ సింగ్‌కు నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశం**

హనుమకొండ,వాయిస్ టుడే: విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వసతి,ఆహార సదుపాయాలు నాణ్యతతో ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. సోమవారం హనుమకొండ సుబేదారిలోని గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ బాలుర కళాశాల వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని కిచెన్ షెడ్,ఆర్వో వాటర్ ప్లాంట్,టాయిలెట్లు,డార్మెటరీలను పరిశీలించి నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం స్టోర్‌రూమ్‌లో నిల్వ ఉంచిన కూరగాయలు,పప్పులు,బియ్యం తదితర ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ స్టోర్‌లో ఉన్న నిల్వలు మరియు రికార్డుల్లో నమోదైన వివరాల మధ్య వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. అలాగే పప్పు దినుసులు,ఇతర ఆహార పదార్థాల నిర్వహణ సరిగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత వార్డెన్ హాల్ సింగ్‌కు నోటీసు జారీ చేయాలని డీటీడీవో ప్రేమకళను ఆదేశించారు. హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏ కళాశాలలో చదువుతున్నారు,భోజనం మరియు స్నాక్స్ సమయానికి అందుతున్నాయా,ఆహార నాణ్యత ఎలా ఉందనే అంశాలపై ఆరా తీశారు. అదేవిధంగా వారానికి ఎన్నిసార్లు చికెన్,మటన్,గుడ్లు అందిస్తున్నారో వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు మెరుగైన వసతి,పరిశుభ్రమైన వాతావరణం,నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులకు అన్నారు. విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

తొర్రూరు, మే 11 వాయిస్ టుడే : ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో సోమవారం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భాష పంగు మహేందర్, కాంట్రాక్టర్ వేల్పుల ఐలయ్యలు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 17ను విద్యాశాఖ రంగంలో తీసుకువచ్చి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని విద్యా సంస్థలలో అవకాశం లేకుండా చేస్తూ అనేక ఇబ్బందులు గురిచేస్తుందని పేర్కొంటూ ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందవలసిన వాటను వాళ్లకు కేటాయించకుండా గుజరాత్ రాష్ట్రంలోని మఫ్పత్ లాల్ కంపెనీకి లోపాయికారంగా టెండర్లను అంట పెడుతూ మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి జీవో నంబర్ 17 ను వెంటనే రద్దు పరిచి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు టెండర్లలో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ అసోసియేషన్ సభ్యులు గుండే రామ్ నర్సయ్య,వేల్పుగొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కొడుకుకు ఒక న్యాయం.. సామాన్యులకు ఒక న్యాయమా..?

**కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి**

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాస్యం విజయ్ భాస్కర్**

**బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వరంగల్ కమిషనరేట్ ముట్టడి**




హనుమకొండ,వాయిస్ టుడే: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై వచ్చిన ఆరోపణల విషయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం,కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని మాజీ కార్పొరేటర్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు దాస్యం విజయ్ భాస్కర్ విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు వరంగల్ కమిషనరేట్‌ను ముట్టడించి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దాస్యం విజయ భాస్కర్ మాట్లాడుతూ ఈ కేసును పక్కదారి పట్టించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,బాధిత మైనర్ బాలిక కుటుంబ సభ్యులను వేధించిన పోలీసు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం చేయడంతో పాటు ఆమె కుటుంబానికి రక్షణ కల్పించాలని,బండి సంజయ్ కుమారుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఖండించారు. "బండి సంజయ్ కొడుకుకు ఒక న్యాయం.. సామాన్యులకు ఒక న్యాయమా?" అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బండి భగీరథ్‌ను అరెస్టు చేసి బాధిత మైనర్ బాలికకు న్యాయం చేయాలని..లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని విజయ్ భాస్కర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంజర్ల మనోజ్ కుమార్,యూనివర్సిటీ ఇంచార్జ్ జెట్టి రాజేందర్,రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్,రావుల కొలన నరేందర్,పబ్బోజు శ్రీకాంత్ చారి,సందీప్ యాదవ్,చిర్ర మహేష్ గౌడ్,చిర్ర ప్రకాష్ గౌడ్,స్నేహిత్,వినీల్ రావు,ఇస్మాయిల్,భార్గవ్,ఆదిత్య,అభినవ్,47వ డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.





# దేశాభివృద్ధిలో మహిళలకు 33% రిజర్వేషన్లు కీలకమైన మైలురాయి

### రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి శివ నాగేశ్వరరావు

హైదరాబాద్, మే 10: రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ సోమవారం హైదరాబాద్ , ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకువచ్చిన చారిత్రాత్మక 'నారీ శక్తి వందన్ అధినియం' (మహిళా రిజర్వేషన్ బిల్లు) పట్ల మా 'రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే)' సంపూర్ణ మద్దతును ప్రకటిస్తోందని రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి శివ నాగేశ్వరరావు తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33% వాటా కల్పించడం అనేది దేశాభివృద్ధిలో ఒక కీలక మైలురాయి అని అన్నారు.

భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుకన్న మహిళా సాధికారతను నిజం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చారిత్రాత్మకమైన 'మహిళా రిజర్వేషన్ బిల్లు'ను తీసుకురావడం జరిగిందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తూ మోడీ తీసుకున్న ఈ నిర్ణయం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ పరిణామం. ఇది మహిళా లోకానికి దక్కిన గొప్ప అదృష్టంగా మా పార్టీ భావిస్తోంది. అయితే, మహిళలకు ఇంతటి గొప్ప మేలు జరుగుతుంటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, వారి మిత్రపక్షాలు ఈ బిల్లు పట్ల వ్యవహరించిన తీరు, వారి వ్యతిరేక వైఖరి అత్యంత విచారకరమని అన్నారు. ఇది ఆ పార్టీకి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధి లేమిని తెలియజేస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో, ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన మా 'రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే)' జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఈ బిల్లుకు అనుకూలంగా నిర్వహించిన ధర్నాలో శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, మహిళా బిల్లు పట్ల అవలంబించిన వ్యతిరేక విధానాలను అట్టడుగు వర్గాల ప్రజలకు, మహిళలకు తెలియజేయడమే లక్ష్యంగా, మా నాయకులు పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో ఈ నిరసన, మద్దతు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. ఈ ధర్నా ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆవశ్యకతను, మోడీ కి మా పూర్తి మద్దతును బహిరంగంగా తెలియజేస్తున్నాము. ఈ ధర్నాకు రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ నాయకులు డాక్టర్ సంఘం శ్రీధర్, రాష్ట్ర నాయకులు దాచారపు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డి రవికుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆర్పీ నీల, పొలిటికల్ ఉమెన్స్ అధ్యక్షులు గంగాపురం పద్మ, జగన్నాథం రాజిరెడ్డి, అసేంట్ ఓనర్ సెక్రెటరీ ఎన్ ఆర్ సి రాజు, ఏఐఆర్‌ఆర్టీ సెక్రెటరీ నర్సింగ్ రావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సాంబ తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్‌పై రాజకీయ కుట్రలు

### జంట నగరాల కాపు సంఘాల జేఏసీ

సోమాజిగూడ: హైదరాబాద్‌లో కేంద్రమంత్రి, బీజేపీ నాయకుడు బండి సంజయ్ కుమార్పై రాజకీయ కుట్రలు జరుగుతున్నాయని జంట నగరాల కాపు సంఘాల జేఏసీ ప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఈ సమావేశంలో విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి రంగిశెట్టి మంగబాబు, జేఏసీ ప్రధాన కార్యదర్శి సమ్మెట ప్రసాద్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంఎస్ వాసు పాల్గొన్నారు. బడుగు వర్గాల నుంచి ఎదిగిన నాయకుడిగా బండి సంజయ్ ప్రభావం పెరుగుతుండటంతో ఆయనను రాజకీయంగా అణగదొక్కేందుకు కొందరు ప్రణాళికాబద్ధంగా కుట్రలు చేస్తున్నారని వారు ఆరోపించారు.

ఇటీవల వచ్చిన ఆరోపణలపై మాట్లాడుతూ, సంబంధిత యువతి గతంలో స్నేహితురాలిగా ఉండి అకస్మాత్తుగా లైంగిక ఆరోపణలు చేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు. డిసెంబర్‌లో జరిగిన సంఘటనల తర్వాత కూడా ఆమె ఇతర ప్రాంతాలకు వెళ్లడం పలు ప్రశ్నలను లేవనెత్తుతోందని పేర్కొన్నారు. ఇష్టానికి విరుద్ధంగా ఏదైనా జరిగితే అప్పుడే ఫిర్యాదు చేయాల్సిందిగా, ఆలస్యంగా ఆరోపణలు రావడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉండొచ్చని వ్యాఖ్యానించారు. బండి భగీరథ్‌ను పావుగా ఉపయోగించి బండి సంజయ్‌ను బలహీనపర్చే ప్రయత్నాలను కాపు సమాజం సహించబోదని హెచ్చరించారు. అయితే, తప్పు చేసినవారు ఎవరైనా చట్టపరంగా శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉన్నందున న్యాయస్థానం తీసుకునే నిర్ణయాన్ని గౌరవిస్తామని తెలిపారు. కొన్ని మీడియా సంస్థలు ప్రసారం చేస్తున్న కథనాలు చట్టపరంగా సముచితంగా లేవని, రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రచారం జరుగుతోందని ఆరోపించారు. ఈ సమావేశంలో దేవరాజు, భరత్ కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నర్సుల వైద్యసేవలు అభినందనీయం

### నైటింగేల్ ఎక్సలెన్స్ అవార్డుతో సన్మానం






తొర్రూరు, మే 11 వాయిస్ టుడే : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు విధినిర్వహణలో భాగంగా వృత్తిపరంగా అవసరమైన వైద్య సేవలు అందిస్తున్న నర్సులు చేస్తున్న సేవలు ఎంతగానో అభినందనీయమని మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి రమేష్, హెచ్ ఎఫ్ ఎం ట్రస్ట్, జి వి ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ జి వెంకన్న ఇశ్రాయేలు అభినందించారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పలువురు నర్సులకు హెచ్‌ఎఫ్‌ఎం ట్రస్ట్, జీవీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైటింగేల్ ఎక్సలెన్స్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకన్న ఇశ్రాయేలు మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జీవీఎస్ ఫౌండేషన్, హెచ్‌ఎఫ్‌ఎం ట్రస్ట్ అద్వర్యం లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలోని కొంత మంది నర్సులు వారి వారి ప్రాంతాలలో నర్సులు గా రోగులకు ఎనలేని సేవలు అందిస్తూ వస్తున్నారని, వారు రోగులకు చేస్తున్న ఎనలేని సేవలను గుర్తించి హెచ్‌ఎఫ్‌ఎం ట్రస్ట్ , జివిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వారికి "నైటింగేల్ ఎక్సలెన్స్ అవార్డు " ను అందజేసినట్లు తెలిపారు. మహబూబాబాద్ మునిసిపాలిటీ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ మరియూ యుపిహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత చేతుల మీదుగా పలువులను ఘనంగా సన్మానించి వారికి సర్టిఫికేట్, మొమెంటో, గిఫ్ట్ అందచెయ్యడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎఫ్ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి సునీత , ట్రెజరర్ పి జాన్ విక్టర్, బోర్డ్ సభ్యులు పూర్ణచందర్, లేఖన, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక కేసులో నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

**కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**బీజేపీ నాయకులకు వంత పాడుతూ కవచంగా మారిన తీరు**

**మాజీ ప్రభుత్వ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ,వాయిస్ టుడే:లి మైనర్ బాలికపై అత్యాచారం చేసి తీవ్ర అన్యాయం చేసిన నిందితుడిని ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడమే కాకుండా పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టే చేసి తరువాత సెక్షన్లు మార్చి కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్,మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. సోమవారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులంతా నిందితుడిని ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడాన్ని ఖండిస్తున్నారని తెలిపారు. బాధ్యతగల ప్రతిపక్ష పార్టీ నాయకులుగా నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎవరైనా అన్యాయం చేసినా,ముఖ్యంగా సెలబ్రిటీలు నేరాల్లో భాగమైతే వారినే ప్రధాన నిందితులుగా చేర్చి కఠినంగా శిక్షిస్తామని చెప్పారని.. కానీ ప్రస్తుత కేసులో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇటీవల కేటీఆర్ రైతుల పక్షాన నిర్వహించిన సదస్సు సందర్భంగా పార్టీ జెండాలు తొలగిస్తున్నారని కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన నాయకులపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేశారు కానీ బాధితురాలు రెండేళ్లుగా కేంద్రమంత్రి తనయుడి వేధింపులకు గురవుతూ తల్లిదండ్రులతో కలిసి ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ నిందితుడిని కఠినంగా శిక్షించాలని చెబుతుండగా రాష్ట్రంలో మాత్రం సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ నాయకులకు వంతపాడుతూ నేరస్తులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బీజేపీ నాయకులు చేస్తున్న అరాచకాలకు కవచంగా మారిన రాష్ట్ర ప్రభుత్వ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్,నాయకులు పులి రజినీకాంత్,సదానందం గౌడ్,సదాంత్,దువ్వ కనకరాజు,కుమ్మరి కోటిలింగం,బరిగెల వినయ్,మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల ఎదుగుదలను అడ్డుకునే కుట్రలు

**బండి సంజయ్‌పై దుష్ప్రచారం వెనుక రాజకీయ కుతంత్రాలు**

**బీసీ బిడ్డ ఎదుగుదలను ఓర్వలేక టార్గెట్ చేస్తున్నారు**

**మున్నూరు కాపు నేతలు**



కరీంనగర్,మే 11(వాయిస్ టుడే): తెలంగాణలో మున్నూరు కాపు సమాజం రాజకీయ,సామాజికంగా ఎదుగుతున్న వేళ ఆ వర్గాన్ని అణగదొక్కే కుట్రలు పన్నుతున్నారని మున్నూరు కాపు సంఘం నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ వర్గానికి చెందిన నాయకులు ఉన్నత స్థానాలకు ఎదగడాన్ని కొందరు ఓర్వలేక దుష్ప్రచారాలకు తెరలేపుతున్నారని జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ పటేల్,ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్ పటేల్ ఆరోపించారు. నగరంలోని నక్షత్ర హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యంగా కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్రమంత్రి స్థాయికి ఎదిగిన కరీంనగర్ ఎంపీ,కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై జరుగుతున్న ప్రచారం రాజకీయ కుట్రలో భాగమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కులగణన వివరాల్లో మున్నూరు కాపుల జనాభాను కేవలం 3.9 శాతంగా చూపించడం వెనుక కూడా రాజకీయ ఉద్దేశాలున్నాయని ఆరోపించారు.ఇది మున్నూరు కాపుల సామాజిక బలాన్ని తగ్గించి చూపే ప్రయత్నమని విమర్శించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం వెనుక అగ్రవర్ణ రాజకీయ శక్తుల కుట్ర ఉందని వారు పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల నుంచి ఎదిగిన నాయకుడిని బద్నాం చేయాలనే ఉద్దేశంతో కావాలనే కొన్ని అంశాలను పెద్దఎత్తున వైరల్ చేస్తున్నారని ఆరోపించారు.గత డిసెంబర్‌లో జరిగిన అంశాన్ని ఇప్పుడు ప్రధాని సభకు ముందు తెరపైకి తీసుకురావడం యాదృచ్ఛికం కాదని,ఇది స్పష్టమైన రాజకీయ కుతంత్రమని వ్యాఖ్యానించారు.ఎవరైనా తప్పు చేసి ఉంటే చట్టాలు,న్యాయ వ్యవస్థ ఉన్నాయి. చట్టపరంగా విచారణ జరగాలి. తప్పు నిరూపణలు కాకముందే సోషల్ మీడియాలో వ్యక్తిత్వాన్ని దెబ్బ తీయాలని చేయడం దుర్మార్గం అని మండిపడ్డారు.తన కుమారుడు తప్పు చేసి ఉంటే చట్టపరమైన చర్యలకు తాను కూడా వ్యతిరేకం కాదని స్వయంగా బండి సంజయ్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.అలాంటి పరిస్థితుల్లోనూ ఆయనను టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేయడం వెనుక రాజకీయ ద్వేషమే కారణమని పేర్కొన్నారు.కార్యకర్త స్థాయి నుంచి కార్పొరేటర్‌గా,అక్కడి నుంచి ఎంపీగా,అనంతరం కేంద్ర సహాయ మంత్రిగా ఎదిగిన బండి సంజయ్ రాజకీయ ప్రయాణం బీసీ వర్గాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.అలాంటి నాయకుడి ఎదుగుదలను కొందరు జీర్ణించుకోలేక వ్యక్తిగత దాడులకు దిగుతున్నారని విమర్శించారు.మున్నూరు కాపులంతా బండి సంజయ్‌కు అండగా నిలుస్తారని,ఆయనపై జరుగుతున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.అదే సమయంలో మున్నూరు కాపుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలను స్వాగతిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కరీంనగర్‌కు చెందిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్,మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం,కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే మున్నూరు కాపు వర్గానికి చెందిన ఆకుల నరసయ్యకు వ్యవసాయ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడాన్ని కూడా స్వాగతించారు.సమాజానికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించాలని,మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో బొమ్మరాతి రామచంద్రం, తిరుమణి రాజేశం పటేల్,ఆకుల యాదయ్య పటేల్,అనురాసు కుమార్, బొమ్మరాతి సాయికృష్ణ పటేల్,బండి ప్రశాంత్ పటేల్,కళ్యాడపు నరేష్ పటేల్, మ్యాడం శివకాంత్ పటేల్, వెంకటేశ్వర్లు పటేల్,నేతికుంట అనుప్ పటేల్,నరేందర్ పటేల్,అమర్ పటేల్ పాల్గొన్నారు.



## ఆలమ్నీ బిల్డింగ్ నిర్మాణానికి సాంకేతిక విద్యాశాఖ అనుమతి

**మంజూరు పత్రాలు అందుకున్న ఓఎస్ఏ అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు**

హనుమకొండ,వాయిస్ టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం సోమవారం కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా మార్చి 29న నిర్వహించిన ప్లాటినం జూబ్లీ వేడుకలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పూర్వ విద్యార్థులు,అధ్యాపకులు,అతిథులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ సంఘం తరపున హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. అలుమ్ని భవనం నిర్మాణం కోసం కళాశాల ప్రాంగణంలో 4.6 గుంటల స్థలాన్ని సాంకేతిక విద్యాశాఖ అనుమతితో కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి.శ్రీనివాస్ రావు మరియు సంఘ సభ్యులకు అధికారికంగా అందజేశారు. అలుమ్ని సంఘానికి స్థలం కేటాయించి నందుకు సంఘ సభ్యులు కళాశాల ప్రిన్సిపాల్ మరియు సాంకేతిక విద్యాశాఖ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ స్థలంలో త్వరలో అలుమ్ని భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమావేశంలో నిర్ణయించారు. అలుమ్ని భవనాన్ని అద్భుతంగా నిర్మించుకునుటకు పూర్వ విద్యార్థులందరూ సహకరించాలని ఎగ్జిక్యూటివ్ కమిటీ తరుపున విజ్ఞప్తి చేసారు. అనంతరం ఇటీవల ఈసెట్ ఆంధ్రప్రదేశ్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన కళాశాల విద్యార్థులను పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సమావేశం అనంతరం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులంతా కలిసి సాంకేతిక విద్యాశాఖ అలుమ్ని బిల్డింగ్ నిర్మాణంకొరకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఇ.వి.శ్రీనివాస్ రావు,ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్,కోశాధికారి ఆనంద్ కుమార్,ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి,ఈ. శ్రీనివాస్ రావు,సహాయ కార్యదర్శులు మహేందర్,వసంత్ కుమార్,ధర్మ శ్రీనివాస్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రెటరీ శశి,సంఘ వ్యవస్థాపక సభ్యులు,ముఖ్య సలహాదారులు టీఎన్ స్వామి,ప్రకాశ్,మధుసూధన్ రావు,కార్యవర్గ సభ్యులు శ్యామ్ కుమార్,అంబాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్ర కోసం కదలిరండి విజయవంతం చేయండి

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర**



కరీంనగర్, మే 11(వాయిస్ టుడే): హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హిందూ ఏక్తాయాత్ర కోసం హిందూ బంధువు లందరూ కదిలి రావాలని,యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర కోరారు.కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్లో ప్రతి ఏటా హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర నిర్వహించడం ఒక ఆనవాయితీగా వస్తుందన్నారు. హిందువుల సంఘటిత శక్తిని చాటేందుకు,లక్షలాదిమందితో జరిగే ఈ యాత్రకు తెలంగాణ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చిందని తెలిపారు. కరీంనగర్లో జరిగే భారీ ఆధ్యాత్మిక కార్యక్రమంగా హిందూ ఎక్తాయాత్ర కు ఖ్యాతి గుర్తింపు లభించిందన్నారు. గత 12 ఏళ్లుగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం కరీంనగర్ నగరాన్ని కాషాయమంగా మార్చుతూ, ప్రతి ఏటా ఎంతో ఘనంగా,వైభవంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్నారని తెలిపారు. వైశ్య భవన్ నుండి ప్రారంభమై కరీంనగర్లోని ప్రధాన కూడళ్ల మీదుగా కొనసాగే ఈ యాత్ర అశేష హిందూ బంధువుల,వివిధ హిందూ సంఘాల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగుతుందన్నారు.



## బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి

**– మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్**

జమ్మికుంట, మే 11 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర హోమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ బాలిక పై అఘాయిత్యానికి పాల్పడిన సందర్భంగా నమోదైన ఫోక్సో కేసులో రాష్ట్ర ముఖ్యమంత్రి తో కలిసి కుమ్ముక్కయ్యాడని, ఎన్నో విషయాలలో నీతులు మాట్లాడిన ఆయన తన కొడుకును కాపాడే విషయంలో మైనర్ బాలికకు అన్యాయం చేస్తూ మహిళ సమాజాన్ని కించపరుస్తూ సమాజానికి ఏం సూచన చేస్తున్నారు అంటూ మండి పడ్డారు. బండి సంజయ్ వెంటనే రాజీనామా చేసి ఫోక్సో కేసులో నిందితులకు ఏ శిక్ష పడుతుందో ఆ శిక్ష తన కొడుకుకు కూడా పడేలా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్స్ కోలుగురి సురేష్, పొనగంటి రాము, చింతల శ్రీనివాస్, పి ఏ సి ఎస్ చైర్మన్ పోనగంటి సంపత్,మంద రాజేష్, పోల్సనీ వేణుగోపాల్ రావు,భిక్షపతి, శివశంకర్,శివ నాయకులు శ్రీనివాస్,రాము,సందీప్,నదీశ్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## మహిళా సమైఖ్య సంఘ భవనం ప్రారంభించిన సుడా చైర్మన్

**మహిళా సాధికారత కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ప్రభుత్వం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్, మే 11(వాయిస్ టుడే): రూరల్ మండలం బహదూర్ఖాన్ పేటలో రూపాయలు పది లక్షలతో నిర్మించిన మహిళా సమైఖ్య భవనాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం సంబంధించిన నిధులతో నిర్మించిన మహిళా భవనం ఈ రోజు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను మహిళా సాధికారత దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సర్పంచ్ గుర్రం సంధ్య తిరుపతి రెడ్డి ఈ సంఘ భవనం త్వరిత గతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జగన్ మోహన్ రెడ్డి,డీఈ జనార్దన్,ఏఈ సమ్మయ్య,కంరెడ్డి రంరెడ్డి,సాయిని తిరుపతి,సర్పంచులు మోతే ప్రశాంత్ రెడ్డి,బోగొండ ఐలయ్య,కూర నరేష్ రెడ్డి,కామల్ గౌడ్,లక్ష్మి నారాయణ, రాజు,అంజయ్య,బాపురెడ్డి,తిరుపతి, అంజయ్య,మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో 43 కిలోల తూకాన్ని అంగీకరించం

**డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం వార్నింగ్**

**రైస్ మిల్లర్లు ఇబ్బంది పెడితే రైతులతో కలిసి ధర్నాకు సిద్ధం**

**కేంద్ర జీపీఎస్ విధానంతో లారీల కొరత**

**ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి**

**రైతు సమస్యలపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భేటీ**



కరీంనగర్, మే 11(వాయిస్ టుడే): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను కలిసి రైతాంగ సమస్యలపై చర్చించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో బిఆర్ఎస్ పాలనలో రైతు వ్యతిరేక విధానాలతో రైతులు విసిగిపోయారు.ఒక సంచికి నాలుగు కిలోలు అదనంగా తూకం వేసి రైతులను నట్టేట ముంచిన ఉదంతాలు అనేకం చూశాం.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల నుంచి రైతులకు ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా తప్ప-తాలుతో సంబంధం లేకుండా,కోతలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది.ఈ విషయం ప్రతి రైతన్నకు తెలుసు" అని అన్నారు.దురదృష్టవశాత్తు ఈసారి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిపిఎస్ విధానం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు లారీలు రాలేకపోవడంతో క్షేత్రస్థాయిలో రైతుల నుండి ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.ఈ నేపథ్యంలో ఒక ఎమ్మెల్యేగా,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా తప్ప తాలుతో సంబంధం లేకుండా కోత లేకుండా ధాన్యాన్ని కొనాలని కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు.ధాన్యం సేకరణ వేగవంతం చేసేందుకు లారీల సంఖ్య పెంచాలి. ప్రతి మండల స్థాయి కొనుగోలు కేంద్రం వద్ద,రైస్ మిల్లు వద్ద ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి. ప్రతిరోజు సమీక్షించేందుకు ఒక ప్రత్యేక అధికారిని,డాష్ బోర్డును ఏర్పాటు చేయాలి.ప్రతి కొనుగోలు కేంద్రం,రైస్ మిల్లు వద్ద సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఇది రైతు పక్షపాత కాంగ్రెస్ ప్రభుత్వం.గడిచిన రెండు సంవత్సరాలలో రూ.1,60,000 కోట్ల బడ్జెట్‌ను రైతు సంక్షేమం కోసం ఖర్చుపెట్టిన సర్కార్ రేవంత్ రెడ్డి సర్కార్.రైతు రుణమాఫీ,రైతు భరోసా, బోనస్,ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించాం.భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమం కోసం రైతులకు ఎక్కడ అన్యాయం జరిగినా సహించేది లేదు అని స్పష్టం చేశారు. గతంలో ప్రతిపక్ష హోదాలో రైతులకు అన్యాయం జరిగినప్పుడు పోరాటాలు,ఉద్యమాలు చేశాం. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నప్పటికీ రైతన్న సమస్యల గురించి కలెక్టర్ కు వివరించి మా చిత్తశుద్ధిని నిరూపించుకున్నాం. కలెక్టర్ క్షేత్రస్థాయిలో తిరుగుతున్నారు, నిరంతరం సమీక్షిస్తున్నారు అని తెలిపారు.అధికారులు,ప్రభుత్వం బాగా పనిచేసినప్పటికీ రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.అలా ఇబ్బందులు పెట్టిన చోట నేను స్వయంగా వెళ్లి రైతు సోదరులతో కలిసి ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నాను.ఎట్టి పరిస్థితుల్లోనూ 43 కిలోల తూకాన్ని అంగీకరించబోం అని హెచ్చరించారు. రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారని,దాని తర్వాత కూడా వారి ప్రవర్తనలో మార్పు రాకపోతే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని ఎమ్మెల్యే సత్యం పేర్కొన్నారు.జిల్లా నలుమూలల నుండి రైతుల ద్వారా,ప్రచార మాధ్యమాల ద్వారా వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని,రేపటి నుండి ఇలాంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందని భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరీంనగర్ జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు ఉప్పుల అంజన్ ప్రసాద్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్,సీనియర్ నాయకులు కోల రమేష్,రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్ పాల్గొన్నారు.

## కరీంనగర్ ప్రముఖ పాత్రికేయులు అనిల్ కుమార్‌కు ఉత్తమ జాతీయ జర్నలిస్ట్ అవార్డు



కరీంనగర్, మే 11(వాయిస్ టుడే): పత్రికారంగంలో విశిష్ట సేవలు అందించిన కరీంనగర్ తెలుగు వార్త బ్యూరో అనిల్ కుమార్‌కు ఉత్తమ జాతీయ జర్నలిస్టు అవార్డు లభించింది. దేశవ్యాప్తంగా సామాజిక సమస్యలు, ప్రజా అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన చేసిన విశ్లేషణాత్మక కథనాలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు సంఘాల నాయకులు,సామాజిక కార్యకర్తలు అనిల్ కుమార్‌ను అభినందించారు. నిజాయితీతో కూడిన వార్తా రచన,ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.ప్రజలకు నిష్పక్షపాత సమాచారాన్ని అందించడం జర్నలిస్టుల ప్రధాన ధ్యేయమని తెలిపారు. తనకు సహకరించిన సహచరులు,కుటుంబ సభ్యులు,పాఠకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కొదురుపాక పదవ తరగతి విద్యార్థికి సన్మానం




బోయినపల్లి ఏప్రిల్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి) : పదవ తరగతి పరీక్షల్లో బోయిన్పల్లి మండల టాపర్ గా నిలిచిన కొదురుపాక జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కుదుడుల మహేశ్వరి తండ్రి ఎల్లయ్య విద్యార్థి 525 మార్కులతో బోయినపల్లి మండల టాపర్ గా నిలిచింది. రవీంద్రభారతిలో బిసిటిఏ ఎన్జీవో యూనియన్ ఆధ్వర్యంలో మండల వారీగా టాపర్ విద్యార్థులకి ప్రతిభా పురస్కార్ కార్యక్రమంతో సత్కరించడం జరిగింది . అందులో భాగంగా కొదురుపాక జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని కూడుదుల మహేశ్వరి 565 మార్కులతో బోయినపల్లి మండల టాపర్ గా నిలిచినా ఆమెకు ప్రతిభా పురస్కార్ అవార్డు తో సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ఇన్చార్జి హెచ్ఎం మాధవి లత మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. మా కొదురుపాక గ్రామముకి చెందిన కూడుదుల మహేశ్వరి మండల టాపర్ గా నిలవడం మాకెంతో గర్వంగా ఉందని అలాగే ఇప్పటినుండి ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి పూర్తి సహకార సహకారాలు మా నుండి అందిస్తామని కొదురుపాక గ్రామ సర్పంచ్ డాక్టర్ కత్తెరపాక మంజుల సుధాకర్ తెలిపారు. అలాగే వందకి 100% విద్యార్థులు ఉతిర్ణత కావడానికి కారుకలు అయినా అధ్యాపక బృందానికి మరియు తల్లిదండ్రులకి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## ప్రజాప్రతినిధులపై వచ్చే ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరగాలి

**కాంగ్రెస్ డిమాండ్**

**బండి సంజయ్ నీ కొడుకు పై వచ్చిన ఆరోపణలకు నిరూపించుకోవలి : వైద్యుల అంజన్ కుమార్**



కరీంనగర్, మే 11(వాయిస్ టుడే): ఇటీవల కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు బండి భగీరథ పై సోషల్ మీడియాలో మరియు పత్రికల్లో ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ సమాధానం చెప్పాలి. అంజన్ కుమార్ డిమాండ్ చేశారు దేశం, ధర్మం కోసం పని చేస్తామని చెప్పే బీజేపీ,తమ నాయకులపై వచ్చే ఆరోపణల విషయంలో అదే నిబద్ధత చూపాలి.చట్టం ముందు అందరూ సమానమే.ఈ కేసులో పోలీసులు నిష్పక్షపాతంగా,పారదర్శకంగా విచారణ జరపాలి.బాధితురాలికి న్యాయం జరగాలి అని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ డిమాండ్ చేశారు.విచారణ పూర్తయ్యే వరకు బండి సంజయ్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి పోలీసులతో సహకరించాలని కోరుతున్నాం.బాలికకు పోలీసు రక్షణ కల్పించాలి పత్రిక ముందుకు వచ్చి బండి సంజయ్ పత్రికా ముఖంగా జరుగుతున్న వ్యవహారాలపై వివరణ ఇవ్వాలి.ఇక్కడ హిందు బాలికకు అన్యాయం చేసిన బండిపై చర్యలు తీసుకోవడంలో బీజేపీ మౌనాన్ని ఏమనాలి.బీజేపీ పార్టీకి,కేంద్ర ప్రభుత్వానికి సమాజం పట్ల బాధ్యత ఉంటే వెంటనే బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి.బండి సంజయ్ కు నీతి,నిజాయితీ ఉంటే ఈ కేసు కొనసాగుతున్నంత కాలం ఆయన ఎంపీ,మంత్రి పదవికి రాజీనామా చేసి కేసు విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విదంగా సహకరించాలి అన్నారు.

## హుజురాబాద్‌లో త్వరలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు : ఒడితల ప్రణవ్

**– ప్రణవ్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా.**

**– వైద్య రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి**



హుజురాబాద్ మే 11 (వాయిస్ టుడే): హుజూరాబాద్ ప్రధాన ఆసుపత్రిలో త్వరలో ట్రామా కేర్ సెంటర్ ప్రత్యేక విభాగం ఏర్పడబోతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ట్రామా సెంటర్ రహదారి వెంబడి ప్రమాదాలు జరిగినప్పుడు త్వరితగతిన స్పందించి క్షతగాత్రులను తక్షణ చికిత్స అందించడానికి ఉపయోగ పడుతుందని, వరంగల్, కరీంనగర్ ప్రధాన పట్టణాలకు మధ్యన హుజురాబాద్ ఉండడం వల్ల ఈ సెంటర్ రావడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహాతో ఇటీవల పలుమార్లు చర్చించగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో వైద్య రంగంలో అనేక నూతన మార్పులు తీసుకొచ్చి పేదలకు సరైన సమయంలో వైద్య సేవలు అందిస్తున్నామని ప్రణవ్ పేర్కొన్నారు.

## పారిశుద్ధ కార్మికులపై తేనెటీగల దాడి

నర్సాపూర్ (వాయిస్ టుడే) : లోపారిశుద్ధ్య కార్మికులపై ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేసిన సంఘటన మండల కేంద్రమైన హత్నూరలో సోమవారం చోటుచేసుకుంది. పారిశుద్ధ కార్మికులు వాటర్ ట్యాంకు వద్ద పైప్లైన్ లీకేజీ మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా తేనెటీగలు పరిశుద్ధ కార్మికులపై దాడి చేశాయి. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన పరిశుద్ధ కార్మికులను సర్పంచ్ ఎల్లయ్యతో పాటు స్థానిక నాయకులు ప్రజలు వెంటనే పరిశుద్ధ కార్మికులను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స చేయించారు. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి మజార్ కనీసం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హిందూ ఏక్తా యాత్రకు సర్వం సిద్ధం

**రాష్ట్రం నలుమూలల నుండి తరలి రానున్న కాషాయ సైనికులు**

**పిల్లా పాపలతో ఏక్తా యాత్ర ర్యాలీకి వచ్చేందుకు సిద్ధమైన కరీంనగర్ పార్లమెంట్ ప్రజలు**



కరీంనగర్, మే 11(వాయిస్ టుడే): హిందూ ఏక్తా యాత్రకు సర్వం సిద్ధమైంది. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 12న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'హిందూ ఏక్తా యాత్ర'కు రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చేందుకు కాషాయ శ్రేణులు సిద్ధమయ్యాయి. మరోవైపు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఊరూవాడా నుండి తరలివచ్చి హిందూ ఏక్తా యాత్రను వీక్షించేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మరోవైపు హిందువులందరినీ సంఘటితం చేయడమే లక్ష్యంగా ప్రతి ఏటా బాల గంగాధర్ తిలక్ గణేశ్ ఉత్సవాలను ప్రారంబి ంచిన సంగతి తెలిసిదే.అదే స్పూర్తితో హిందువులందరినీ రాజకీయాలకు అతీతంగా సంఘటితం చేయాలనే లక్ష్యంతో సరిగ్గా 16 ఏళ్ల క్రితం బండి సంజయ్ కుమార్ గుప్పెడు మందితో కరీంనగర్ లో "హిందూ ఏక్తా యాత్ర"ను ప్రారంభించారు.ఇంతింతై వటుడింతై అన్నట్లుగా గుప్పెడు మంది నుండి వందలుగా,వేలుగా హిందువులంతా తరలివచ్చి హిందూ ఏక్తా యాత్రలో పాల్గొంటున్నారు.ప్రతి ఏటా హిందూ ఏక్తా యాత్రకు వచ్చే హిందువుల సంఖ్య పెరుగుతూనే ఉంది.గత ఏడాది సైతం భారీ సంఖ్యలో జనం తరలివచ్చారు. ఈసారి అంతకు మించి ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. గతానికి భిన్నంగా ఈసారి 'హిందూ ఏక్తా యాత్ర'కు రావాలంటూ కాషాయ శ్రేణులు,కార్పొరేటర్లు ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్నారు. కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. కాషాయ శ్రేణులు తమ తమ డివిజన్లలోని,కాలనీల్లోని గోడలపై 'హిందూ ఏక్తా యాత్ర'కు తరలి రావాలంటూ స్వయంగా వాల్ పెయింటింగ్ రాశారు. సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.బండి సంజయ్ ఆధ్వర్యంలో ఈనెల 12న సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ లోని వైశ్యా భవన్ నుండి ప్రారంభమయ్యే ఏక్తా యాత్ర కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు జనం ఉత్సాహం చూపుతుండటంతో వారికి ప్రత్యేకంగా రవాణా సదుపాయం కల్పించేందుకు కాషాయ శ్రేణులు సిద్ధమయ్యాయి.మరోవైపు ఎండాకాలం కావడంతో ఏక్తా యాత్రలో పాల్గొనే వారికి కాషాయ శ్రేణులు,హిందుత్వ వాదులు, వ్యాపారులు స్వచ్ఛందంగా మంచినీళ్లు,మజ్జిగ,ఇతర ఆహార పానియాలను అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేశారు. కరీంనగర్ లోని వైశ్య భవన్ నుండి 12న సాయంత్రం 4 గంటలకు హిందూ ఏక్తా యాత్ర ర్యాలీ ప్రారంభం కానుంది.ర్యాలీ ఆరంభంలోనే వైశ్యాభవన్ వద్ద హిందుత్వ వాదులను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగిస్తారు.అనంతరం వైశ్యా భవన్ నుండి ప్రారంభమయ్యే ర్యాలీ రాజీవ్ చౌక్,టవర్ సర్కిల్,గంజ్,కమాన్ , వన్ టౌన్, వెంకటేశ్వర టెంపుల్, అమరవీరుల స్థూపం, జయశంకర్ సర్కిల్, రాజీవ్ చౌక్ మీదుగా తిరిగి వైశ్య భవన్ కు చేరుకుంటుంది. ఇక్కడే హిందూ ఏక్తా యాత్రను ముగిస్తారు.ఈ యాత్రకు కులాలను పక్కన పెట్టి హిందువులంతా రావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల కార్యకర్తలంతా ఈ యాత్రకు హాజరవుతుండటం విశేషం. ముఖ్యంగా వివిధ కుల సంఘాల నాయకులంతా సంఘీభావం తెలిపారు.వీరితోపాటు వివిధ వృత్తి సంఘాలు, ధార్మిక సంస్థలు, కళాకారులు,కార్మిక సంఘాల నాయకులు ఈ యాత్రలో పాల్గొనబోతోన్నాయి.ఆకట్టుకోనున్న కళారూపాలు,సాంస్కృతిక ప్రదర్శనలు దాదాపు 6 గంటలపాటు కొనసాగే హిందూ ఏక్తా యాత్రలో పాల్గొనే హిందుత్వ వాదులు, కరీంనగర్ పట్టణ ప్రజలను ఆకట్టుకునేలా వివిధ రూపాల్లో కళా ప్రదర్శనలు నిర్వహించ నున్నారు. ఇప్పటికే కేరళ నుండి హనుమంతుడు,హైదరాబాద్ నుండి శ్రీరాముడి విగ్రహాలను కరీంనగర్ కు తరలిస్తున్నారు.ఢిల్లీ నుండి ప్రత్యేక వేషధారణలతో ఆకట్టుకునే కళాకారులను రప్పిస్తున్నారు.కేరళ నుండి డప్పు వాయిద్య కళాకారులు వస్తున్నారు.ప్రత్యేకంగా సిరిసిల్ల నుండి ప్రతి ఏటా ధ్వజాలు రాబోతున్నాయి.ఏక్తా యాత్ర ప్రదేశాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,మేయర్ కొలగాని శ్రీనివాస్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ళ రమేష్,కార్పోటర్లు పరిశీలించారు.



## సైన్స్ ల్యాబ్ లతో శాస్త్రీయ విజ్ఞానం పెంపు

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

తిమ్మాపూర్, మే 11(వాయిస్ టుడే): ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ సైన్స్ ల్యాబ్ ల వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించవచ్చన్నారు. విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు ఈ ల్యాబ్ ఏర్పాటు చేయడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.అనంతరం బాలయ్యపల్లి గ్రామంలో వీవో భవన నిర్మాణ పనులకు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సమావేశాలు, గ్రామస్థాయి కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు,ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఈ తరహా కేంద్రాలు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, లక్ష్మిదేవిపల్లి,గొల్లపల్లి,జూగుండ్ల గ్రామాల సర్పంచులు నీలం చంద్రారెడ్డి,ఎం.స్వరూప-తిరుపతి, పురం శ్వేత-కిరణ్,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,శ్రీగిరి రంగారావు,రెడ్డిగాని రాజు,రాములు యాదవ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం కార్యాల్లో మద్యం సేవించి వారిపై చర్యలు తప్పవు

**బాలానగర్ ఎస్సై లెనిన్ హెచ్చరిక**



మహబూబ్నగర్ జిల్లా మే 11 (వాయిస్ టుడే) జడ్చర్ల /బాలానగర్ మండలంలోని 37 గ్రామపంచాయతీల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల ఆవరణల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై లెనిన్ సోమవారం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాలు, రైతు వేదికలు, పశు వైద్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణల్లో యువత మద్యం సేవిస్తూ పోలీసులకు పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వేసవి కాలంలో ఇటీవల కొంతమంది యువకులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద మద్యం సేవించి, ఖాళీ సీసాలు పగులగొట్టి వెళ్లిపోతున్నారని, దీంతో కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తప్పు చేసింది ఎవరైనా సరే సహించేది లేదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను రాత్రి 9 గంటల తర్వాత అవసరం లేకుండా బయటకు పంపవద్దని సూచించారు. మద్యం సేవించి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని ఎస్సై లెనిన్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ప్రారంభించిన సర్పంచ్ దార సురేష్





ఇల్లందకుంట, మే 11 (వాయిస్ టుడే): ఇల్లందకుంట మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాఠశాల విద్య -ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మే 11 నుండి మే 17, 2026 వరకు విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడానికి సిద్ధం అయింది. ఇందులో భాగంగా మొదటి రోజు అనగా మే 11 రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట లో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ని గ్రామ సర్పంచ్ దార సురేష్ ప్రారంభించడం జరిగింది. మరియు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశానుసారం ఏర్పాటుచేసిన సమ్మర్ క్యాంపు ని మండల తహసిల్దార్ భాస్కరరావు ప్రారంభించడం జరిగినది. ఇల్లందకుంటలోని భవిత కేంద్రాన్ని మండల తహసిల్దార్ భాస్కర్ తో పాటు గ్రామ సర్పంచ్ దార సురేష్ ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ ధార సురేష్ మాట్లాడుతూ ఈ యొక్క సమ్మర్ క్యాంపులో కూచిపూడి నృత్యము, సంగీతము, చిత్రలేఖనము, ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్, ఆటలు మరియు విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీసే విధంగా వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటన్నింటినీ మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ వేసవి సెలవులను చక్కగా వినియోగించుకొని వారి యొక్క మానసిక స్థాయిని మెరుగుపరచుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి కోరడం జరిగినది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ దార సురేష్ , ఇల్లందకుంట మండల తహసిల్దార్ భాస్కరరావు, ఇల్లందకుంట మండల విద్యాధికారి కె. రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీమ్, ఉపాధ్యాయులు కే. జయప్రకాష్ , సిహెచ్. వేణు, కే. సత్యనారాయణ, కే. శంకర్, ఏ. సురేష్ , సిహెచ్.రామకృష్ణ, జి. అన్నపూర్ణ, యం .సమ్మిరెడ్డి, సిహెచ్. కౌసల్య, ఎం. ఐలయ్య, జె. రాధికా రాణి, డి. ఉమాదేవి, యు. లక్ష్మణాచారి, డి.పరమేష్ , వనిత, ఎం. స్రవంతి, ప్రకాష్ పాల్గొన్నారు.



## పాస్ పోర్ట్ షార్ట్ ఫిలిం విడుదల


బోయినపల్లి ఏప్రిల్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన పెగ్గర్ల శ్రీకాంత్ రచించి దర్శకత్వం చేసిన పాస్ పోర్ట్ షార్ట్ ఫిలిం బోయిన పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విడుదల చేశారు. పాఠశాల గ్రౌండ్ లో పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేయగా కార్యక్రమాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఏం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ తో పాటు పలువురు పాస్ పోర్ట్ షార్ట్ ఫిలిం ను విడుదల చేశారు.బోయినపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ చిన్న ప్రయత్నంగా షార్ట్ ఫిలిం తీసి యువతకు మంచి మెసేజ్ అందించాలన్న ఉద్దేశంతో ఈ చిత్రం తీసినట్టు తెలిపారు. సమాజంలో నిత్యం జరిగే యదార్థ సంఘటనలను కళ్లకు కట్టినట్లు ఈ చిత్రంలో చూపించడం జరిగిందని తెలిపారు . ఈ షార్ట్ ఫిలింలో సందగిరి శేఖర్, సాన్విక, ప్రశాంత్, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, మీన్సి, సంబ మహేందర్ ను నటీనటులుగా నటించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ బోయిన్పల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్ మంచి సందేశాన్ని అందించే షార్ట్ ఫిలిం తీయడం అభినందనీయమని అన్నారు ఇలాగే మరెన్నో చిత్రాలు తీసి మంచి స్థాయికి ఎదగాలని కోరారు ప్రతి ఒక్కరు కూడా ఈ షార్ట్ ఫిలిం ను చూసి శ్రీకాంత్ ను దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, నాయకులు గుంటి శంకర్, బోయిని రాజు,మెరుపుల జలంధర్, నిమ్మ శ్రీనివాసరెడ్డి, పిట్టల రమేష్,కొలుపుల ప్రవీణ్, కొప్పుల నగేష్, దాసరి సుధాకర్, బొడ్డు తిరుపతి, అలువాల అజయ్ తదితరులు ఉన్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి జయంతోత్సవ వేడుకలు

## నాగార్జునసాగర్‌లో వైభవంగా ఏర్పాట్లు

నాగార్జునసాగర్, మే 11(వాయిస్ టుడే): పైలాన్ కాలనీలోని సురికి, కొత్త బ్రిడ్జి వద్ద వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో జయంతోత్సవాలు మే 12వ తేదీ మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. అని ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అర్చకులు పోచం బోట్లశంకర్ శర్మ నేతృత్వంలో స్వామివారికి విశేష పూజలు జరుగుతాయి. ఉదయం ఐదు గంటలకు గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. తదుపరి పుణ్యాహవచనం, పంచామృతాభిషేకం, తమలపాకులతో సింధూర అర్చన, గోత్రనామార్చన కార్యక్రమాలు వరుసగా జరుగుతాయి. ఉదయం తొమ్మిది గంటలకు మంగళహారతి, మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాద వితరణ ఉంటుంది. మధ్యాహ్నం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. భక్తజనులంతా కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి సేవలో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు అంకయ్య, దాసు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు కోరారు.







## మెథడిస్ట్ సంఘ ఆధ్వర్యంలో సువార్త కూడికల గోడపత్రిక ఆవిష్కరణ

ఝరాసంగం మే 11 (వాయిస్ టుడే) : రాయికోడ్ మండలం పీపడ్‌పల్లి గ్రామంలో మెథడిస్ట్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించబోయే "రక్షణ కుటుంబాల ఆశీర్వాద సువార్త కూడికలు" కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలను ఘనంగా ఆవిష్కరించారు. మే 23, 24 తేదీలలో జరగనున్న ఈ సువార్త కూడికలు --- నశించిపోతున్న ఆత్మల రక్షణార్థం మరియు ఆత్మీయ జీవన వికాసం కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘకాపరి పాస్టర్ రవీందర్, పాస్టర్ సంజీవ్, లెమేన్ యం. ప్రభాకర్, స్టార్ యూత్ ప్రెసిడెంట్ ఎం. రాజ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ యర్రొల అనిల్‌కుమార్ తదితర సంఘ పెద్దలు పాల్గొని గోడపత్రికలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "ఈ కూడికల ద్వారా విశ్వాసం, ప్రేమ, ఆత్మీయత ప్రతి కుటుంబంలో పుష్పించాలి. 'నేనే మార్గమును, సత్యమును, జీవమును' అని ప్రభువైన యేసు తెలిపిన వాక్యాన్ని ప్రతి కుటుంబం అనుభవించాలి" అని సందేశం అందించారు. కార్యక్రమంలో సొన్నయిల దుర్గప్ప, యం. సంజీవ్, యం. విజయ్, జె. కిష్టప్ప, ఏర్రొల రాజు, ఏర్రొల సుదర్శన్, యం. పౌలు, యం. మోహన్, జనొల్ల అనిల్‌కుమార్, దేవదానం, ప్రశాంత్, యం. సునీల్, యం. సుమన్, యం. శ్రీను, మధుకర్, జె. మాణిక్యం, యర్రొల సునీల్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని భక్తులను ఈ ఆధ్యాత్మిక కూడికలకు ఆహ్వానిస్తున్నామని, ఈ సమావేశాల ద్వారా ప్రతి కుటుంబం దేవుని ఆశీర్వాదాలను పొందాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## న్యాయస్థాన సమస్యలను పరిష్కరిస్తా

### రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల ,శాఖ మంత్రి ఉత్తమ్ మార్ రెడ్డి

హుజూర్ నగర్, మే 11 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ న్యాయస్థానాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి న్యాయవాదులకు హామీ ఇచ్చారు. హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గెలుపొందిన తర్వాత మొదటిసారిగా ఆ సంస్థ అధ్యక్షుడు నారపరాజు శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సాముల రామిరెడ్డి సీనియర్ న్యాయవాది కుక్కడపు బాలకృష్ణ లతో కలిసి మంత్రిని మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాలుగు ఎకరాల విస్తీర్ణంలో అధునాతన సౌకర్యాలతో న్యాయస్థాన భవన సముదాయము మరియు న్యాయమూర్తుల గృహ సముదాయాల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. న్యాయస్థానాల్లో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధ్యక్షులు నారపురాజు శ్రీనివాసరావు ను మంత్రి కోరారు. తమ సమస్యలపై స్పందించిన మంత్రికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బార్ కౌన్సిల్ సభ్యులు న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు.

## సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్




హుజూర్‌నగర్, మే 11 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులకు విద్యా సంవత్సరం ముగిసిన అనంతరం లభించే విరామ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేసిందని చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ను ఎంఈఓ భూక్య సైదా నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సహపాఠ్య అంశాలకు కూడా ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ఈ సమ్మర్ క్యాంపు నందు విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న క్రీడాంశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తర్ఫీదునిస్తారని, క్యాంపుకు హాజరయ్యే వారికి స్నాక్స్ కూడా ఇస్తారని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా అందజేస్తారని తెలిపారు. కావున విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొని తమకు ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్లు మున్నీ బేగం, పాశం శేఖర్, కామల్ల రాజు పాల్గొన్నారు.



## దళిత క్రైస్తవుల మీద జరుగుతున్న దాడులు వెంటనే ఆపాలి: పాస్టర్ డేవిడ్ రాజ్

హుజూర్ నగర్ ,మే11( వాయిస్ టుడే ప్రతినిధి): ఏఐసిఎఫ్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల మీద జరుగుతున్న దాడులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సరైన న్యాయం జరిగేటట్టు అందరూ ఐక్యతతో కలిసి పోరాడాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ డేవిడ్ రాజు అన్నారు హుజూర్ నగర్ పట్టణంలో సోమవారం జరిగిన పాస్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ ప్రకారం దళితులకు కలిగి హక్కులను సద్వినియోగం చేసుకోవాలని మే 25న జరగనున్న దళిత ఐక్యవేదికను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారుఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు దళిత సంఘ వేదిక నియోజకవర్గం నాయకులు భీమ్పంగు శీను పాస్టర్ సంఘం జిల్లా నాయకులు మేడిపాల్ అన్నపాక రవికాంత్ మాతంగి పీటర్ హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు మేసా దేవ సహాయం చైర్మన్ తల కప్పల దయాకర్ ఊటుకూరి రాజు రాపోలు ఫిలిప్ ఇస్సాకు ఆశీర్వాదం సాల్మన్ ఇంకా అనేక దైవజనులు పాల్గొన్నారు.

## మహిళలతో జోరుగా గంజాయి సరఫరా

### జడ్చర్లలో 2.71 కేజీల గంజాయి పట్టివేత

జడ్చర్ల (వాయిస్ టుడే) మే 11 : జడ్చర్లలో గంజాయి విక్రయిస్తూ పశ్చిమ బెంగాల్ కు చెందిన ఇద్దరు మహిళలు పట్టు పడడంతో పాటు వారి వద్ద 2.71 కేజీ గంజాయి లభించినట్లు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ ఎల్. నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం జడ్చర్ల పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి వివరాలు వెల్లడించారు. ఎక్సైజ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి, జిల్లా అబ్కారి శాఖ అధికారి సుధాకర్ ఆదేశాలతో జడ్చర్ల పట్టణంలోని న్యూ బస్టాండ్ వద్ద జడ్చర్ల ఎక్సైజ్ సీఐ విప్లవ రెడ్డి నేతృత్వంలో న్యూ బస్టాండ్ సమీపంలో విస్తృతంగా తనిఖీలు చేపడుతుండగా పశ్చిమబెంగాల్ కు చెందిన ముని బరనో, కల్పన బారమాన్ వద్ద 2.71 కేజీల గంజాయి లభించింది. దీంతో వారిని వెంటనే అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా బెంగాల్ రాష్ట్రం నుండి 30 వేలకు కేజీ చొప్పున గంజాయి తీసుకొని వచ్చి ఐదు గ్రాముల ప్యాకెట్ తయారుచేసి జడ్చర్ల,బాలనగర్ మండల లోని పరిశ్రమల వద్ద పనిచేసే కార్మికులే లక్ష్యంగా 300



రూపాయలకు 5 గ్రాముల ఒక ప్యాకెట్ విక్రయిస్తున్నట్లు తమ విచారణలో తెలిసిందని వివరించారు. ఈ ఇద్దరు మహిళల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు కార్తీక్ రెడ్డి, జే. నాగరాజు,సిబ్బంది కంటయ్య, సురేష్, పద్మ తదితరులు ఉన్నారు.



## అంగన్వాడీ టీచర్లకు మొబైల్ అందజేత

మహబూబ్నగర్ జిల్లా మే 11 (వాయిస్ టుడే) : జడ్చర్ల / రాజాపూర్ కేంద్రంలో లో ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు మెరుగైన సేవల మేరకు మొబైల్ ను అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎంపీడీవో విజయలక్ష్మి , ఎమ్మార్వో రాధాకృష్ణ, మండల అంగన్వాడి లా సూపర్వైజర్ నర్మదా, గ్రామ సర్పంచి మరియు, అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.




## యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### వారం రోజుల్లో సభ్యత్వ నమోదు పూర్తి అయ్యేలా కృషి చేయాలి

### నియోజకవర్గాల సభ్యత్వ పుస్తకాల అందజేత

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి

నాగార్జునసాగర్ మే 11 వాయిస్ టుడే: జర్నలిస్టుల హక్కుల రక్షణ కోసం యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున సాగర్ నియోజకవర్గానికి సంబంధించిన సభ్యత్వ నమోదు పుస్తకాలను జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులంద రినీ ఏకం చేస్తూ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. వారం రోజుల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసి నివేదికలు అందించాలని కోరారు. అలాగే త్వరలోనే జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్న ట్లు తెలిపారు, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు అందేలా చూడటంతో పాటు, హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు మరియు ఇళ్ల మంజూరు కోసం యూనియన్ నిరంతరం పోరాడుతుం దని ఆయన స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో టీయూడబ్ల్యూజే ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ అండగా ఉంటుందన్నారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గడువులోగా సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సభ్యత్వ నమోదులో ఎటువంటి పొరపాట్లు లేకుండా పట్టణ సభ్యులు నరసింహ, రాజు, ప్రకాష్, అప్పారావు, తో కలిసి పకడ్బందీగా నిర్వహిస్తా మని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకు సతీష్, రేపాల సతీష్, కందగట్ల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## "పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలవడమే మా లక్ష్యం"

### హుగ్గేల్లీ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్ రెడ్డి

ఝరాసంగం, మే 11 (వాయిస్ టుడే) : జహీరాబాద్ మండలంలోని సామాజిక సేవే లక్ష్యంగా, పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలవాలనే సంకల్పంతో హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. హుగ్గేల్లీ గ్రామానికి చెందిన మాలేకాడి నర్సమ్మ--నర్సిములు దంపతుల కుమార్తె అశ్విని (సుస్మిత) వివాహ ప్రధానము కార్యక్రమానికి సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా వధువు కుటుంబానికి వివాహ కానుకగా ?10,000/- (పది వేల రూపాయల) చెక్కును సర్పంచ్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, "సమాజంలో మార్పు తీసుకురావాలన్నా, పేద కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నా సామాజిక సేవ ఎంతో అవసరం. ముఖ్యంగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, వార్డు సభ్యులు బాల్‌రాజ్, నరేష్, నాయకులు పాండురంగ రెడ్డి, రాజశేఖర్, సంజీవ్, రాములు, నర్సిములు, మొగులప్ప, మహేష్ తదితర గ్రామస్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సర్పంచ్ చేసిన ఈ ఆర్థిక సహాయాన్ని గ్రామ ప్రజలు మరియు వధువు కుటుంబ సభ్యులు ప్రశంసించారు.




## వేసవి ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం

మహబూబ్ నగర్ జిల్లా మే 11 (జడ్చర్ల ): నవాబు పేట్ మండల కేంద్రంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నవాబు పేట్ లో ఉచిత వేసవి క్యాంప్ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఈ ఈ కార్యక్రమాన్ని తేదీ 11 నుండి 25 తేదీ వరకు జరుగును కాకు మండలంలోని వివిధ గ్రామాలకు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు ఈ ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ కుమార్,ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీ ఓ బద్రునాయక్, గ్రామ సర్పంచ్ గీతా రాణి, మండల వ్యాపార సంఘ అధ్యక్షులు సుధాకర్ చారి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు

హుజూర్ నగర్, మే11 (వాయిస్ టుడే ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి మే 17 వరకు చేపట్టిన విద్యా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ రామారావు, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం కళాశాల కరపత్రాలను, బ్యానర్ ని విడుదల చేసి విద్యా వారోత్సవాల వేడుకలను ప్రారంభించారు. సౌరవ్ డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు వారితో కళాశాల ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ ఒప్పందం ద్వారా కళాశాల విద్యార్థులకు అగ్రి,సర్వే, ఫిక్స్ వింగ్ అంశాలలో డ్రోన్స్ ఆపరేటర్స్ గా ట్రైనింగ్ ఇవ్వడం,డ్రోన్ ఆపరేటర్ గా ఉద్యోగం కల్పించడం జరుగుతుంది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్ఎస్ సునంద, ఐక్య సి కోఆర్డినేటర్ ఎస్ ప్రియాంక,బీ శ్రీనివాస్,ఎస్ బాలరాజు, డాక్టర్ నాగేష్,బి నాగార్జున, డాక్టర్ జే వెంకటేశ్వర్లు,వి.లక్ష్మీ నారాయణ, మాలతి మట్టయ్య ప్రవీణ్, యోగి, రాధా, స్రవంతి, సైదానాయక్ పాల్గొన్నారు.



## ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఖమ్మం, మే 11 : ప్రజలు సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన మనుబోలు రామారావు తన ఇంటికి వెళ్లే పంచాయతీ రోడ్డుకి ముళ్ళ కంప వేసి ప్రజా రహదారిని అడ్డగించడం గురించి ఫిర్యాదు చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం వెంకటాపురం, వంగవీడు, సిరిపురం గ్రామాలకు చెందిన పలు రైతులు పాలవాగు తర్వాత వచ్చు భగవానుల పురం గ్రామం వెళ్ళు స్టేజి నుండి ఆర్ అండ్ బి రోడ్డు ఎడం ప్రక్కన వరద వెళ్ళుటకు వేసిన పైపులు గత ఏడాది డ్యామేజ్ అయ్యాయని, ఒకవైపు మాత్రమే మళ్లీ పైపులు వేసారని రెండోవైపు పూడ్చివేసారని దానివల్ల వర్షం పడినప్పుడు నీరు వాగు వైపుకు రావటం లేదని, పాత పైపులు తీయకపోతే తమకు చాలా నష్టం జరుగుతుందని న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి ఈఈ ఆర్ అండ్ బి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం పట్టణానికి చెందిన పగిళ్ళ రాము తనకు దివ్యాంగుల కోటాలో మీసేవ సెంటర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడిఎంకు రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు డి. నాగరాజు ఖమ్మం నగరానికి చెందినటువంటి నిరుపేద దివ్యాంగుల కుటుంబానికి చెందిన పదిమంది దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ రెండవ జాబితాలో పరిశీలించి అర్హత మేరకు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.

# ‘భగీరథ్‌ను అరెస్టు చేయాలి’

ఖమ్మం మామిళ్లగూడెం: బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయిభగీరథ్‌ను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం నగరంలో భగీరథ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ మాట్లాడుతూ.. పోక్సో కేసు నమోదు చేసినా భగీరథ్‌ను అరెస్టు చేయకపోవడం బాధాకరమన్నారు. డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు బొడ్డు మధు, తుడుం ప్రవీణ్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు రమణ, ఉపాధ్యక్షురాలు షేక్ బేగం, అజిత, అమరావతి, కుమారి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని సీపీఐ (ఎం.ఎల్.) న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో పీవైఎల్, పీఓడబ్ల్యూ, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శులు గొర్రెపాటి రమేశ్, వై.జానకి, జి.మస్తాన్ మాట్లాడారు.. అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి కుమారుడు సాయిభగీరథ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితులకు కఠిన శిక్ష విధించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.




బాలికను వేధించిన కేంద్ర మంత్రి కుమారుడు భగీరథ్ వెంటనే అరెస్ట్ చేయాలని, సంజయ్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని భారాస నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భగీరథపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. నాయకులు కూరాకుల నాగభూషయ్య, బిచ్చాల తిరుమలరావు, మక్బుల్, జ్యోతిరెడ్డి, సుగుణారావు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మంత్రి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేంద్ర మంత్రి కుమారుడ్ని, వత్తాసు పలుకుతున్న మంత్రిని అరెస్ట్ చేయాలని భారాస జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్‌సీ తాతా మధుసూదన్ సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఖమ్మంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

### పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు: షేక్ బాజీ బాబా

ఖమ్మం, మే 11( వాయిస్ టుడే): ఖమ్మం నగరం నడిబొడ్డున విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయని, కిరాణా షాపుల్లో కూడా మద్యం లభిస్తుందని, దీనిపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని షేక్ బాజీ బాబా ఆరోపించారు. ఖమ్మం పట్టణంలో విచ్చలవిడిగా బహిరంగంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండా సిట్టింగ్ లను నిర్వహిస్తూ, అధిక రేటుకు మద్యం విక్రయిస్తున్న చర్యలు తీసుకోవడం లేదని,ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల విచ్చలవిడిగా ఖమ్మం పట్టణంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, దీని ద్వారా పలు ఘర్షణలు, నేరాలు జరుగుతున్నాయని, యువత పెడదోవ పడుతుందని, అటు ఎక్సైజ్ శాఖ అధికారులు కానీ.. ఇటు పోలీసులు కానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. అధికారులు కనుసన్నల్లోనే ఈ వ్యాపారం జోరుగా నడుస్తుందని, ఖమ్మం పట్టణంలో కొన్ని ప్రాంతాలలో లి24 గంటలులి మద్యం లభించే దుకాణాలు ఉన్నాయని, కిరాణా షాపుల్లో కూడా మద్యం అమ్మే స్థాయికి ఖమ్మం పట్టణం చేరుకుందని, అన్నీ తెలిసిన కూడా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని,వాటి మీద చర్యలు తీసుకోవడంలో ఎక్సైజ్ అధికారులు తీవ్రంగా విఫలమయ్యారని, వారికి తెలిసినా కూడా వాటిపై చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేయడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. మద్యం మత్తులో అఘాయిత్యాలకు, నేరాలకు, పాల్పడుతున్నారని, ఖమ్మం పట్టణంలో దీనిపై చర్యలు తీసుకోవడంలో లిఎక్సైజ్ శాఖలి పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఖమ్మం పట్టణంలో అధికారులు గుర్తించి అట్టి బెల్ట్ షాపులు లికిరాణా షాపుల్లోలి మద్యం అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని,ఆయన ఎక్సైజ్ అధికారులకు డిమాండ్ చేశారు.




## పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగించిన ట్రాఫిక్ పోలీసులు, ఆటో డ్రైవర్

ఖమ్మం, మే 11( వాయిస్ టుడే ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్వారం గ్రామానికి చెందిన మాలోతు మంజుల వైద్యం కోసం ఖమ్మం నగరానికి వచ్చి పాత బస్టాండ్ లో ౦౦0414697 గల ఆటోలో ఎక్కి శ్రీ చక్ర హాస్పిటల్ కి వెళ్లి చూసేసరికి బ్యాగు ఆటోలో మర్చిపోయినట్లు గుర్తించి సమీపంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వచ్చి ఆటో పై వున్న గుర్తులతో ఫిర్యాదు చేశారు. ట్రాఫిక్ పోలీసులు పాత బస్టాండ్ వద్ద ఆటో అడ్డాలో వివరాలు సేకరించి ఆటో డ్రైవర్ కు సమాచారం ఇవ్వండంతో ఆటో డ్రైవర్ బ్యాగ్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి మాలోత్ మంజుల కు ట్రాఫిక్ పోలీసుల సమక్షంలో బ్యాగు తో పాటు అందులోని 20 వేల నగదును అప్పగించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ ను, ట్రాఫిక్ సిబ్బందిని ఇన్స్పెక్టర్ అభినందిచారు.

## రోడ్డు దాటుతుండగా ఢీకొన్న కారు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థిని దుర్మరణం


వర్గల్: ఓ డిగ్రీ విద్యార్థిని రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో మృతి చెందింది. గౌరారం ఎస్సై ఆరోగ్యం తెలిపిన వివరాలు.. సంగారెడ్డి జిల్లా, రాయికోడ్ మండలం, ఇందూర్ గ్రామానికి చెందిన జె.భార్గవి (21) పెద్దపల్లిలోని ఫులే గురుకులంలో డిగ్రీ బీకాం కంప్యూటర్‌లో చేరింది. మొదటి సంవత్సరం నుంచి సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం మహాత్మా జ్యోతిబా ఫులే బీసీ గురుకులంలో తరగతులు వింటూ పరీక్షలు పెద్దపల్లిలో రాసేది. ఇటీవల డిగ్రీ తృతీయ సంవత్సరం పరీక్షలు రాసి తన సొంత ఊర్లోనే ఉంటుంది. ఆదివారం వర్గల్ ఫులే గురుకులంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి హాజరైంది. సోమవారం తిరుగు ప్రయాణంలో భాగంగా రాజీవ్ రహదారి దాటుతుండగా సిద్దిపేట నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు, పోలీసులు ఆర్వీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. తండ్రి విఠల్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆరోగ్యం తెలిపారు.




## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం

నర్సంపేట : ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ కుటుంబాన్ని విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు పరామర్శించారు. నర్సంపేట మండలం ముత్తోజిపేటలోని బాధిత కుటుంబానికి రూ.3లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చి, భవిష్యత్తులో తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## మహబూబ్‌నగర్‌లో స్పోర్ట్స్ బైక్ - కారు ఢీకొని.. ఐదుగురు మృతి



మహబూబ్‌నగర్: రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్‌లో చోటు చేసుకుంది. నగర బైపాస్ రోడ్డులోని పాలకొండ సమీపంలో స్పోర్ట్స్ బైక్, కారు ఒకదానికి మరొకటి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. బైక్‌పై ఉన్న ఇద్దరు, కారులోని ముగ్గురు ప్రాణాలు విడిచారు. కారులో మృతిచెందిన వారిని గౌసియా (30), ఆమిర్ (18 నెలలు), ఉజేఫా (8)గా గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. ఆమె పరిస్థితి విషమంగా ఉంది.

# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

### పగడాల నాగరాజు ఆధ్వర్యంలో ఆందోళన దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం, మే 11( వాయిస్ టుడే): ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో నగర మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి దీఖఅంఆ ాఖఅయిఖఎ ఖబమ్ఖతీ కుమారుడు సాయి భగీరథపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరియు బీజేపీ పార్టీ పరస్పరం ఒకరిని ఒకరు కాపాడుకునే రాజకీయాలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. సాధారణ ప్రజలకు ఒక న్యాయం, అధికార నాయకుల కుటుంబాలకు మరో న్యాయం అమలు అవుతోందని ఆరోపించారు.

ముఖ్యమంత్రి అసెంబ్లీలో “చట్టం ముందు అందరూ సమానులే” అని చెప్పినా, ఇప్పుడు మైనర్ బాలికకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వం మౌనం వహించడం దురదృష్టకరమన్నారు. ఒక మైనర్ బాలిక కుటుంబం ఫిర్యాదు చేసినప్పటికీ కఠినమైన సెక్షన్లు నమోదు చేయకుండా కేసును బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. “బేటీ బచావో -- బేటీ పడావో” అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే బీజేపీ నాయకులు, ఇప్పుడు బాలికల రక్షణ విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. దేశం కోసం, ధర్మం కోసం అంటూ ప్రజలను మోసం చేసే నాయకుల అసలు స్వరూపం బయటపడిందన్నారు. బండి సంజయ్ వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని, లేకపోతే ప్రధాని ఛీఖతీవఅంతీఖ వీశీంఆ ఆయనను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నిందితుడిని కాపాడే ప్రయత్నాలు ఆపి, బాధిత బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, బిచ్చల తిరుమలరావు, మాజీ కార్పొరేటర్ మేకల సుగుణరావు, షకీనా, జ్యోతి రెడ్డి, ఎండీవై పాషా, కందాల వీరేందర్, సత్తార్ మియా, గుడి వీరబాబు, చిన్న నాగరాజు, ఉస్మాన్, బలుసు మురళీకృష్ణ, కోడిరెక్కల ఫ్రాన్సిస్, తీగల సతీష్ గౌడ్, పొంగు వెంకట్, తిరుమల్ నాగేశ్వరరావు, మైబూబ్, జావిద్, రమేష్, ప్రవీణ్, దేవరకొండ నాగేశ్వరరావు, గుంటి రాజు, పిట్టల హరి, మిర్యాల రమేష్, సత్తి శివకృష్ణ, దోసపాటి మణికంఠ, ధారా విజయ్ కుమార్, సన్మంతరావు, వెంకట్ లాలు తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**